

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

08 పేజీలు ఆదివారం 12 నవంబర్ 2023 | www.navatelangana.com



సీపీఐ(ఎం) గుర్తును చూపిస్తున్న మహిళ

నీతి.. నిజాయితీకి ఓటు వేయండి

- పేదల పక్షాన అను నిత్యం పోరాటం చేసేది సీపీఐ(ఎం) మాత్రమే
- సీపీఐ(ఎం) నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఎన్నికలు వచ్చినప్పుడు అనేకమంది డబ్బు సంచులతో మేమున్నామని వస్తున్నారని ప్రజలు ఆలోచించి నీతి.. నిజాయితీకి ఓటు వేయాలని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. పేద ప్రజల పక్షాన నిలుస్తూ వారి సమస్యలపైన అనునిత్యం పోరాటం చేసేది సీపీఐ(ఎం) మాత్రమేనని స్పష్టం చేశారు. శనివారం తిప్పర్తి మండల కేంద్రంలో ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిప్పర్తి మండలంలోని రైతు సమస్యలను దృష్టిలో ఉంచుకొని సాగు, తాగునీరు కోసం సీపీఐ(ఎం) అనేక ఉద్యమాలు చేసిందని

మిగతా 7లో...

ఇక ప్రచార హోరు..



- ఊరువాడ లో ఎన్నికల జోరు
- జంపింగ్‌లతో మారుతున్న కండువాలు
- కులాల వారీగా దావతులు
- ఓటర్ల మచ్చిక కోసం పాట్లు

నామినేషన్ల ఘట్టం ముగిసింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు ,బరిలో నిలిచే స్వతంత్రులు ఎన్నికల రణరంగంలోకి దిగారు. ప్రచారాలతో ఊరువాడ ఎన్నికల జోరు ఊపందుకుంది. అటు నుంచి ఇటు నుంచి అటు నాయకులు కండువాలు మార్చు కుంటూ జంపింగ్ చేస్తున్నారు. ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ఓటర్లను మచ్చిక చేసుకు నేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. ఎన్నికలకు ఇక 16 రోజులే గడువు మిగలడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు.

నవతెలంగాణ- మిర్యాలగూడ

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో ఆయా పార్టీ అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ప్రచార రథాలతో గ్రామాల్లో, వాడల్లో తిప్పుతూ ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. అభ్యర్థి పేరుతో ప్రత్యేకంగా సాంగ్స్ తయారు చేయించారు. ప్రజల్లో ఉత్సాహం తీసుకొచ్చే విధంగా మైక్ సెట్‌లతో మారుమోగుతున్నాయి. ఆదివారం, సోమవారం దీపావళి పండుగ సందర్భంగా ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారానికి బ్రేకు వేశారు. తిరిగి మంగళవారం నుంచి ప్రచారం చేసేందుకు అభ్యర్థులు సిద్ధమవుతున్నారు. కాగా అధికార పార్టీ బీఆర్ఎస్ అభ్యర్థులు

మిగతా 7లో...



నా పేరు రాసుకో...

- ప్రచారానికి మహిళలు ,కూలీలు, వ్యవసాయ కార్మికులు ఒక్కొక్కరికి రూ.300
- కండువాలు మారుస్తున్నారు.. కార్యకర్తలుగా మారుతున్నారు

నవతెలంగాణ - భువనగిరి

నా పేరు రాసుకోండి....ఏ పార్టీ నామినేషన్ వేసినా ఆ మహిళలు కనబడుతున్నారు. వారి మెడలో కండువాలు చేతిలో జెండాలు మాత్రమే మారుతున్నాయి. మగవారికైతే ఎక్కువ డబ్బులు ఇవ్వాల్సి వస్తుందని ఆడవారికే ప్రాధాన్యత ఇస్తున్నారు. సందిట్లో సడే మీయలాగా ఆయా పార్టీలు ఇచ్చే రూ.300ల్లో ఆ గ్రామ, వార్డు సంబంధిత నాయకుడు అందులో నుండి రూ.100 వరకు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. దీంతో మహిళలు నాయకులు మీద కోపంతో ఆ పార్టీకి ఓట్లు వేయబోమని తెగేసి చెబుతున్నారు. ఇవ్వకపోతే మరల జరిగే సభకు సమావేశానికి మిమ్మల్ని తీసుకపోమని చెబుతుండడంతో మహిళలు వారి కమిషన్ ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు. ఎన్నికల పేరిట ద్వితీయ శ్రేణి నాయకులకు పెద్ద ఎత్తున డబ్బులు దొరుకుతున్నాయి. ఇంట్లో ఉండే మహిళలు కూడా తమ మెడలో ఉండే బంగారాన్ని తీసి పేదవారిలా తయారవుతూ సభలకు హాజరవుతున్నారు. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల్లో ప్రస్తుత సీజన్లో పత్తి ఏరే పనులకు వెళ్తారు. ఆ పనులకు రామ్ రామ్ చెప్పి రెండు గంటల పాటు జరిగే పార్టీల సభలకు, సమావేశాలకు, ర్యాలీలకు, ప్రదర్శనలకు వెళు తున్నారు. ఆటో డీసీఎం తుఫాన్ లాంటి వాహనాలను ఆయా పార్టీ నిర్వాహకులు ఏర్పాటు చేయడంతో పాటు వారికి వాటర్ ప్యాకెట్లు అందజేస్తున్నారు. 12 ఏండ్ల అమ్మాయి నుండి

మిగతా 7లో...



ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

- 13న నామినేషన్ పత్రాల స్క్రూట్నీ
- 30న పోలింగ్.. 3న కౌంటింగ్
- కేంద్ర ఎన్నికల పరిశీలకులు కే. బాలసుబ్రమణ్యం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లాలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు జరుగనున్న ఎన్నికలు స్వేచ్ఛగా,ప్రశాంత వాతా వరణం లో నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు కే. బాలసుబ్రమణ్యం అన్నారు.శనివారం కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు కె.బాల సుబ్రహ్మణ్యం,అవినాష్ చంపావత్,అర్.కన్నన్,వ్యయ పరిశీలకులు సతీష్ గురు మూర్తి,డిఎంనిమ్జే ,సంతోష్ కుమార్,పోలీస్ పరిశీలకులు విజయ్ సింగ్ మీనా,వినీత్ ఖన్నా లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అర్‌వి.కర్ణన్, ఎస్పీ అపూర్వ రావు,అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తో కలిసి రిటర్నింగ్ అధికారులు,నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల పై సమీక్షించారు.నోడల్ అధికారులవారీగా వారు నిర్వహిస్తున్న ఎన్నికల పనులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు కె.బాలసుబ్రహ్మణ్యం, పోలీస్ పరిశీలకులు విజయ్ సింగ్ మీనా మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పోలీస్,రెవెన్యూ,ఎంసీసీ, ఎఫ్ఎస్‌టీ టీమ్‌లు

మిగతా 7లో...

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

● ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం నల్గొండలోని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమక్షంలో కనగల్ మండలం ధర్వేశిపురం, నల్లగొండ మండలంలోని అన్నారెడ్డి గూడెం, పట్టణంలోని 17వ వార్డుకు చెందిన 200 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి ఎంపీ హస్తం కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాసరెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ మందడి శ్రీనివాసరెడ్డి, బోధనం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిరుమర్తి గెలుపుకోసం ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని వల్లభాపురం గ్రామంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను గెలిపించాలని కోరుతూ జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని కలిసి కారు గుర్తుకు ఓటు వేసి చిరుమర్తిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు బీమనబోయిన ప్రసాద్, ఉపాధ్యక్షుడు నిమ్మల సైదులు, మాజీ సర్పంచ్ బీమానబోయిన వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మాధ లక్ష్మీనారాయణ, బత్తిని రామకృష్ణ, అంబటి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు. నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, తదితరులుపాల్గొన్నారు..



ఎంపీ కోమటిరెడ్డిని కలిసిన కర్ణాటక మాజీ మంత్రి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కర్ణాటక చెందిన మాజీమంత్రి, నలగొండ పార్లమెంట్ ఇన్చార్జి రాజశేఖర్ శనివారం నల్లగొండలోని కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపనయిర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి చర్చించారు.

చిరుమర్తి లింగయ్య ప్రచారం

నవతెలంగాణ- చిట్యాల టౌన్

బీఆర్ఎస్ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరుతూ చిరుమర్తి లింగయ్య శనివారం లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం పట్టణకేంద్రంలో ప్రచారం నిర్వహించారు. లారీ ఓనర్స్ ను డ్రైవర్లనుకలిసి కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు జగన్ బిక్షం రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొడ్డు లింగయ్య, కార్యవర్గ సభ్యులు పంతంగి శ్రీనివాస్ గౌడ్, మైల రాములు, జమాండ్ల నర్సిరెడ్డి, బొమ్మ గాని శంకర్ ,రావుల చిన మల్లారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ- చిట్యాల

చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామంలో శనివారం కాంగ్రెస్ నూతన కార్యాలయాన్ని ఆ గ్రామ మాజీ సర్పంచ్ వడ్డెపెల్లి శ్రీశైలం, కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం తనయుడు వేముల విపుల్ ప్రారంభించారు.అనంతరం గ్రామంలో ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు చికిలమెట్ల సైదులు,తదితరులు పాల్గొన్నారు.

వీరేశంను గెలిపించాలని ప్రచారం



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీలోని ఇందిరా నగర్ లో కాంగ్రెస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలుపు కోసం, ఇందిరానగర్ కాలనీలోని ఎల్లమ్మ గుడి వద్ద పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బోడ స్వామి, బోడ శ్రీనివాస్, బూడిద చంద్రశేఖర్, దేశపాక రాజేష్, చిత్రగంటి యాదయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు జిట్ట బిక్షం పాల్గొన్నారు.

అన్నం పెట్టి ...ఓటు నీకే వేస్తా

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని మేడి ప్రియదర్శిని ఎన్నికల్లో భాగంగా మండలంలోని బెండల్ పహాడ్, పెద్దబావిగూడెం, పెరుమాండ్లబావి, బజాకుంటా గ్రామాలలో శనివారం ప్రచారం నిర్వహించారు .ప్రచారంలో భాగంగా బెండల్పహాడ్. గ్రామంలో. అన్నం పెట్టి ఓటు నీకే వేస్తా.. అంటూ ప్రియదర్శినిని అక్కున చేర్చుకొని ఆకలి తీర్చింది అవ్వ. మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ లు మారాలంటే, అర్హులైన నిరుపేద దళితులకు ఎకరం భూమి పంచాలంటే, చదువుకునే నిరుపేద పిల్లలకు నాణ్యమైన విద్య అందాలంటే, గిరిజన బతుకులు మారాలంటే బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్,మండల అధ్యక్షులు చెరుకుపల్లి శాంతి కుమార్,మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్,జైచందన్, జె.శ్రీనివాస్,మల్లేష్, వినయ్, మహేష్, మల్లికార్జున్ బీఎస్పీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగాల కల్పనలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-త్రిపురారం



ఉద్యోగాల కల్పనలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవికుమార్ ఆరోపించారు. శనివారం బొర్రాయిపాలెం గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు. ప్రజలు మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పాలనలో దేశం సస్యశ్యామలంగా ఉన్నదన్నారు. ముఖ్యంగా మహిళలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ తమదేనన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నక్క సైదయ్య, గద్దల ధనంజయ్య, ఆలంపల్లి వెంకటేశ్వర్లు, ధనావత్ పాండు, ధనావత్ మోయిన్‌నాయక్, మొండికత్తి అంజయ్య, మొండికత్తి సిద్ధు, పెండెం కాటయ్య, పెండెం వెంకటయ్య, కలకొండ లక్ష్మయ్య, కలకొండ రామకృష్ణ, మొండికత్తి అన్నపూర్ణ, నిరసనమెట్ల రావులమ్మ, నక్క జానకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నర్రా యాదయ్య మృతి బాధాకరం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందిన కొండమల్లేపల్లి మండలం పచ్చం బావి గ్రామానికి చెందిన నర్ర యాదయ్య మృతి చెందడం ఎంతో బాధాకరమని కాంగ్రెస్ దేవరకొండ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం పచ్చర్లబావిలో నర్రా యాదయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. యాదయ్య కుటుంబ సభ్యులకు రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ సభ్యులు ఎవరు అధైర్యపడవద్దని, వారి కుటుంబానికి ఎల్లప్పుడూ కాంగ్రెస్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వి.వేమనరెడ్డి, అందుగుల ముత్యాలు, మధునాయక్, వసుకుల బక్కలయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

రాజకీయాల్లో హుందాగా ఉండాలి

● గుత్తా సుఖేందర్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



రాజకీయాల్లో ఉన్నప్పుడు హుందా తనంగా ఉండాలి. విచక్షణ లేకుండా అమర్యాదగా మాట్లాడటం సరైన పద్ధతి కాదు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ని ఉద్దేశించి పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడిన భాషను ఖండిస్తున్నాం. బిసి, మైనారిటీ డిక్లరేషన్ ప్రకటనలతో కాంగ్రెస్ పార్టీ మోస పూరిత హామీలను ఇస్తోంది... కాంగ్రెస్ పార్టీ ఇచ్చే హామీలను తెలంగాణ ప్రజలు నమ్మడం లేదు... అని శాసనమండలిచైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం నల్గొండ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు. కర్ణాటక కాంగ్రెస్ నేతలు తెలంగాణకి వచ్చి హామీలు ఇవ్వడం ఆశ్చర్యంగా ఉంది. దేశంలో ఎక్కువ అవినీతి చేసే రాష్ట్రం కర్ణాటక రాష్ట్రం. అక్కడ పారిశ్రామిక వేత్తలు, బిల్డర్స్ కమిషన్ ఇవ్వలేక బాధపడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు ఆరు గ్యారెంటీ స్కీమ్స్ అమలు చేయడం లేదు. పది సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి చెప్పుకుంటూ బి ఆర్ యస్ పార్టీ ఓట్లు అడుగుతుంటే ఒక్క కేసీఆర్ ని తిట్టడమే పనిగా పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ నేతలు ఓట్లు అడగడానికి వస్తున్నారని విమర్శించారు. దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్ ది. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం అద్భుతంగా అభివృద్ధి చెందింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 స్థానాల్లో 12 సీట్లు బిఆర్ఎస్ పార్టీనే గెలుస్తోంది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇన్ని సార్లు ఓడిపోయిన బుద్దిరాలేదు. ఆయన స్థాయిని మరిచి గజ్వేల్ పోటీ చేస్తా, నల్గొండలో ఒక్క బిఆర్ఎస్ ఎమ్మెల్యేను అసెంబ్లీలో అడుగుపెట్టనియం అని మాట్లాడుతున్నాడని అన్నారు. నల్గొండలో బి ఆర్ యస్ పార్టీ గెలిచే మొదటి స్థానం మునుగోడే. రాజగోపాల్ రెడ్డి ఆయన పరిస్థితి ఏందో చూసుకుంటే మంచిదని హితవు పలికారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన మళ్ళీ కేసీఆర్ రే ముఖ్యమంత్రి. బిఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

బూత్ కమిటీ సభ్యులు కలిసికట్టుగా పని చేయాలి



నవతెలంగాణ-నాగార్జునసాగర్

బూత్ కమిటీ సభ్యులందరూ కలిసి కట్టుగా పనిచేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ పిలుపునిచ్చారు. శనివారం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్‌కాలనీలోని ఆయన నివాసంలో జరిగిన నందికొండ బూత్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డితో కలిసి మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో బూత్ కమిటీ సభ్యుల పాత్ర కీలకమన్నారు. బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తలు పార్టీ విజయం కోసం కష్టపడి పనిచేయాలన్నారు. నందికొండ మున్సిపాలిటీలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఆ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ప్రతిపక్ష పార్టీల ఎత్తుగడలకు పైఎత్తులు వేస్తూ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆఫ్కాబ్ మాజీ చైర్మెన్ విజయేందర్‌రెడ్డి, నందికొండ మున్సిపల్ చైర్‌పర్సన్ కర్ణ అనూష శరత్‌రెడ్డి,వైస్‌చైర్మెన్ మంద రఘువీర్,కౌన్సిలర్లు శిరీష మోహన్‌నాయక్,మంగత నాయక్,నిమ్మల ఇందిరా,రమేష్ జి,రాష్ట్ర నాయకులు బ్రహ్మానందరెడ్డి, నందికొండ బీఆర్ఎస్ అధ్యక్షులు బత్తుల సత్యనారాయణ, నాయకులు రాహుల్ యాదవ్, గౌస్,సైదులు, మధు,శేఖరా చారి,రమావత్ మోహన్‌నాయక్ పాల్గొన్నారు.

అబుల్ కలాం ఆజాద్ జయంతి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసి, విద్యాభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు ఎనలేనివని నాగార్జునసాగర్ ముస్లిం,మైనార్టీ నాయకులు కొనియాడారు. అబుల్ కలాం అజాద్ జయంతి వేడుకలను నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని బైపాస్ చౌరస్తా వద్ద ప్రముఖులు, ముస్లిం,మైనార్టీ నాయకులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సంపత్‌గౌడ్,ఉపాధ్యాయులు శ్రీనివాస్,శేషు, సాంబశివరావు, ఎన్నెస్పీ ఉద్యోగి రాజా, ముస్లిం, మైనార్టీ నాయకులు సోహైల్, హబీబ్, ముజీబ్, జామిన్, జాఫర్,ఇబ్రహీం, షరీఫ్,కాలిక్, మక్బూద్,రోషన్,జావీద్,అష్రాఫ్, యూసుబ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ బెటాలియన్ కవాతు



నవతెలంగాణ-మర్రిగూడ

ప్రజలంతా స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటుహక్కు ను వినియోగించుకునేలా, ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మండలంలోని లెంకలపల్లి, దామెరభీమనపల్లి, కుదాభక్షపల్లి , శివన్నగూడ, మర్రిగూడ గ్రామాలలో శనివారం ఎన్నికల బందోబస్తుకు వచ్చిన పోలీస్ బెటాలియన్‌తో నాంపల్లి సీఐ నవీన్ కుమార్, ఎస్సై కే రంగారెడ్డి ఆధ్వర్యంలో కవాత్ నిర్వమించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సైదులు,రవి, హుస్సేన్, సత్యనారాయణ, వహీద్, పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
ఆదివారం | నవంబర్ 12, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- కాంగ్రెస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి దామోదర్‌రెడ్డి
- కాంగ్రెస్‌లో 100 మంది చేరిక

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, సూర్యాపేట నియోజకవర్గంలో ప్రజల ఆశీర్వాదంతో తాను అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు.పట్టణంలోని ముత్యాలమ్మ బజారులో 25 వ వార్డు ఇన్‌చార్జి కోడి శివయాదవ్ ఆధ్వర్యంలో శనివారం సుమారు 100 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు.వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి మాట్లాడారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ కోట్లాది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన ఘనత ఆమెకే దక్కిందన్నారు.బీఆర్ఎస్ పదేండ్ల దొరలపాలనలో ప్రజలు విసుగు చెంది కాంగ్రెస్‌ను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణలో తమ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి,టీపీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ,



రెబల్ శ్రీను, నెల్లుట్ల స్వామి,కుందమల్ల శేఖర్, ఆలేటి మాణిక్యం తంగెళ్ల కర్నాకర్‌రెడ్డి, అన్నమయ్య రాము,చెరుకురాము,సాయినేత, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుంటిసైదులు ముదిరాజ్, 25వ వార్డు అధ్యక్షులు నేతి సురేష్, సీనియర్ నేతలు సారగండ్ల సత్యనారాయణ, పెండ్యాల రమణనర్సమ్మ, పత్తెపు సత్యనారాయణ, మోర మల్సూర్, వార్డు యూత్ అధ్యక్షుడు గోంద్ర హరీష్, మేడబోయిన నాగరాజు, మోరశభరి, కనకుంట్లనాగరాజు,గోంద్ర మల్లేష్, పతాని సైదులు, ఉత్తెర్ల సాయి, గణేష్, చందనబోయినవెంకటేష్, నక్కమణి,సారగండ్ల సాయి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ్ పద్మావతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-మోతె

కాంగ్రెస్ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌పద్మావతిరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి,ఎంపీపీ ఉపాధి ఆశా శ్రీకాంత్‌రెడ్డి,జెడ్పీటీసీ పుల్లారావు కోరారు.శనివారం మండలపరిధిలోని నామవరం, రాఘవపురం ఎక్స్‌రోడ్డు గ్రామాలలో పద్మావతి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నామవరం గ్రామంలో బీఆర్ఎస్, ఓపీడీఆర్ నుండి 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు.అనంతరం రాఘవపురం ఎక్స్‌రోడ్డు గ్రామంలోని రామాలయంలో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, సర్వారం మాజీ సింగిల్విండో చైర్మెన్ మైనంపాటి గురువారెడ్డి, సీనియర్ నాయకులు సామచిన్నవెంకట్‌రెడ్డి, పులి ఈదయ్య, కామల్ల కోటయ్య, ఉర్లుగొండ ,మామిడిగూడెం సర్పంచులు మామిడి అనిత వెంకటేశ్వర్లు, చెర్వుపల్లి ఎల్లయ్య, కోల లింగయ్య, కారింగుల లింగమూర్తి,తాటికొండ సోమిరెడ్డి, కోల ఉపేందర్, కారింగుల సైదులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్

- పలువురు రాజీనామాకు రంగం సిద్ధం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలంలో శనివారం తిరుమలగిరి మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, వార్డ్ సభ్యులు,ముఖ్య నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు మండలపరిధిలోని మామిడాల క్రాస్‌రోడ్ సమీపంలో జలాల్పురం గ్రామ మాజీ సర్పంచ్ దాచేపల్లి వెంకన్న, మామిడాల సర్పంచ్ బేడిద కరుణాకర్ ,ప్రస్తుత జలాల్పురం సర్పంచ్ కొమ్ము వెంకన్న, రాఘవాపురం ఉపసర్పంచ్ యాకేష్‌తో పాటు పలువురు వార్డుసభ్యులు విలేకర్లతో మాట్లాడారు.తాము బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జలాలపురం గ్రామం మాజీ సర్పంచ్ దాచేపల్లి వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం మొదలైన నాటి నుండి నేటి వరకు నిస్వార్థంగా పార్టీలో పని చేసిన మందుల సామేల్‌కు ఆ పార్టీ తీరని అన్యాయం చేసిందన్నారు.రెండు పర్యాయాలు స్థానికేతరుడైన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించుకోవడంలో మందులసామేల్‌తో పాటు ప్రజలు స్వచ్ఛందంగా పనిచేసి గెలిపించారన్నారు.మూడోసారైనా పార్టీ టికెట్ అవకాశం ఇస్తే ప్రాంత ప్రజలకు సేవ చేసుకుందామని అనుకోగా టికెట్ ఇవ్వకపోవడంతో పార్టీ కోసం త్యాగం చేసిన మందుల సామేల్ తో పాటు అతని అనుచరులకు తీరని అన్యాయం జరగడంతో కాంగ్రెస్‌లో చేరారన్నారు. మాతో పాటు మండలంలో బీఆర్ఎస్‌కు చెందిన ప్రముఖులందరు దాదాపు 300 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేర్చేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో బీఆర్ఎస్ నాయకులు బేట్టం రాజు , కందుకూరి రోశయ్య, ముద్దసాని అంజయ్య, పార్టీ మండల కార్యనిర్వక కార్యదర్శి, వేముల శ్రీనివాస్ ,ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ చైర్మెన్ కొమ్ము వెంకన్న, యూత్ నాయకులు మధు,



రాఘవపుర గ్రామానికి చెందిన బారాజు రామ్మూర్తి,చాగోని శ్రీనివాస్,వేముల అశోక్, కొమ్ము రేణుక, గొడుగు రేణుక, సంపత్, కొమ్ము నవీన్ తదితరులు ఉన్నారు.

అదేవిధంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కేంద్రం 5వ వార్డు నుండి బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్ మాట్లాడుతూ పరాయి పాలన వద్దు స్వయంపాలన ముద్దు..ప్రాంతీయ బిడ్డకు పట్టం కట్టి పరాయి వ్యక్తి పాపపు పాలనకు అంతం పలకాలన్నారు. అలాగే తిరుమలగిరి మున్సిపాలిటీ ఐదో వార్డు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి 30 కుటుంబాలు జెట్టి మురళి, మామిడాల వెంకటేశ్వర్లు, జంపాల భిక్షం,పంగభిక్షం, ఇరుకుల శ్రీనివాస్,ఉల్లోజు కృష్ణమూర్తి, తిరుమణి సోమనారాయణ ,కడెం బాబురావు , వెంకటాచారి, ధరావత్ మోహన్, మహమ్మద్ యాకూబ్ పాషా, గుగ్గిళ్ళ ఈశ్వరాచారి, వడ్డే సంపత్, చిల్లర భిక్షం పలు కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంట అమరేందర్‌రెడ్డి, నాయకులు గంట భిక్షంరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ గుంటకండ్ల అశోక్‌రెడ్డి, కాంగ్రెస్ మండలవర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పేరాల వీరేష్, పట్టణ ఉపాధ్యక్షులు చింతకాయల సుధాకర్, యువజన కాంగ్రెస్ నాయకులు శోభన్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరాననడం అవాస్తవం

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్



తాను బీఆర్ఎస్‌లో చేరుతానని ఓ పత్రికలో వచ్చిన వార్తలో వాస్తవం లేదని లంబాడీ విద్యార్థి సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు హరీష్‌నాయక్ అన్నారు.శనివారం ఆయన మాట్లాడుతూ తాను పదేండ్లుగా కాంగ్రెస్‌లోనే ఉన్నానని, ఇక ముందు కూడా ఆ పార్టీలోనే ఉంటానన్నారు. నా వెనక ఓటుబ్యాంకు ఉండడంతో బీఆర్ఎస్ నాయకులు పిలిచారన్నారు. అక్కడికి వెళ్లిన తర్వాత బీఆర్ఎస్ కండువా కప్పారన్నారు.దానికి నేను ఒప్పుకోలేదన్నారు.

మా మద్దతు కాంగ్రెస్‌కే

నవతెలంగాణ-చివ్వెంల

మా మద్దతు కాంగ్రెస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డికేనని, అతన్ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలంగాణ జన సమితి మండలఅధ్యక్షులు సుమన్‌నాయక్ అన్నారు.శనివారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెచ్చిన తెలంగాణ ఒక కుటుంబానికే పరిమితమైందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అధ్యక్షుడు కోదండరామ్ నిర్ణయాల ప్రకారం కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమ ంలో మండల ఉపాధ్యక్షుడు గోపి,నాగునాయక్, మల్సూర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తా సైనికునిలా పనిచేయాలి

- బొల్లం కల్యాణ్ యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్



బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని అని బొల్లం కల్యాణ్ అన్నారు.శనివారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్‌వీఅధ్యక్షుడు పాషా ఆధ్వర్యంలో మునగాల మండల యూత్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందించిన అభివృద్ధి పథకాలను సంక్షేమ పథకాలను మేనిఫెస్టో ప్రతి గ్రామాన గడపగడపకి తిరిగి ప్రచారాన్ని నిర్వహించి ప్రతి ఒక్కరికి తెలంగాణ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని వివరించాలన్నారు.స్థానిక బీఆర్ఎస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి బడుగు బలహీన వర్గాలకు చెందిన బొల్లం మల్లయ్య యాదవ్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవకై తన జీవితాన్ని అంకితం చేశారన్నారు.బొల్లం గెలుపు ఖాయమైందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుంకర అజయ్‌కుమార్, బీఆర్ఎస్ యువ నాయకులు బొల్లం కల్యాణ్‌యాదవ్,మునగాల మాజీ మండల అధ్యక్షులు ప్రదీప్ పాల్గొన్నారు.

గిరిజనఆత్మీయ సమ్మేళనానికి బయల్దేరిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-తిరుమలగిరి

కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రస్థాయి గిరిజన లోకల్‌బాడీ ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనానికి తిరుమలగిరి మండలం నుండి ఎంపీటీసీలు యాకుబ్‌నాయక్, మోహన్‌బాబు, రవి, దేవానాయక్, శ్రీనునాయక్, రవినాయక్, మహేష్, సుధాకర్, దేవానాయక్, రాములునాయక్ తరలివెళ్లారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్, పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత, మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాంనాయక్ మాట్లాడారు. గిరిజనులకు గిరిజనబంధుతో పాటు ప్రతి గ్రామపంచాయతీకి రూ. 4200 కోట్లతో బీటీరోడ్లు మంజూరు, ప్రతీ గిరిజన గ్రామపంచాయతీకి గిరిజనభవనాలు, మినీ ఫంక్షన్‌హాల్ ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన షేక్‌ఫజివుల్లా

నవతెలంగాణ-నూతనకల్

బీఆర్ఎస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ ఫజివుల్లా కాంగ్రెస్‌లో శనివారం చేరారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ మండల స్థాయి నాయకులు కొంతకాలం నుండి తమకు, తమ మైనార్టీ వర్గీయులకు సముచిత స్థానం కల్పించక పోవడంతో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరును గమనించి ఎలాంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్‌లో చేరుతున్నానని తెలిపారు రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు కోసం అనునిత్యం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు ఉప్పుల పాపయ్య,జట్టంగి గణేష్, మేడేపల్లి అశోక్ పాల్గొన్నారు.



ముస్లిం మతపెద్దలను కలిసిన ఆర్డీఆర్

నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ముస్లింల మైనార్టీ డిక్లరేషన్‌ను అమలు చేసి తీరుతామని ఆ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. టికెట్ వచ్చిన సందర్భంగా దామోదర్ రెడ్డి శనివారం స్థానిక చిన్న మజీద్ వద్ద మత పెద్దలను మర్యాద పూర్వకంగా కలిసి మద్దతు కోరారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 6 నెలల్లోపు కుల గణన చేసి ప్రభుత్వ ఉద్యోగాల్లో, విద్యాసంస్థల్లో, సంక్షేమ పథకాల్లో మైనారిటీలతో సహా బీసీసీ, బీసీఈలతో పాటు వెనకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పిస్తామని పేర్కొన్నారు.అదేవిధంగా మైనారిటీల కోసం బడ్జెట్ రూ.4,000 కోట్లకు పెంపు చేసి బడ్జెట్ నిధుల వినియోగాన్ని నిర్ధారించడానికి ప్రత్యేకంగా మైనారిటీల సబ్ ప్లాన్ తీసుకొస్తామని చెప్పారు. నిరుద్యోగ మైనారిటీ యువతకు, మహిళలకు సబ్సిడీ రుణాలను అందించేందుకు ఏటా రూ. 1,000 కోట్ల కేటాయింపు చేస్తామని తెలిపారు.వక్స్ బోర్డ్ భూములు, ఆస్తుల రికార్డులను డిజిటలైజేషన్, ఆక్రమణకు గురైన ఆస్తులను స్వాధీనం చేసుకుని వక్ఫ్‌బోర్డు కింద నమోదు చేస్తామన్నారు.తనకు మైనార్టీలంతా మద్దతిచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



నవతెలంగాణ

కాంగ్రెస్ పార్టీ మాయజేస్తుంది

- డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కాంగ్రెస్‌పార్టీ ముసలిదని, ప్రజలకు మాయమాటలు చెబుతూ, అమలు కానీ హామీలు ఇస్తూ మయజేయ చూస్తుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేర్ పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పట్టణంలోని పాలు వార్డులలో, ఎస్సీ కాలనీలో ప్రజలనుదేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ఆలేరు పట్టణంలో ఎమ్మెల్యే సునీత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. ముఖ్య మంత్రి కేసీఆర్ అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టి గడపగడపకు పార్టీలకతీతంగా అందిస్తున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు మాత్రం ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇస్తూ, ప్రజలకు శతగోపం పెట్టాలని చూస్తున్నారన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పోరెడ్డి.శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు పతనం తప్పదన్నారు. ఈ సమావేశంలో ఆత్మ చైర్మెన్ జల్లి. నరసింహులు,వార్డు కౌన్సిలర్, బేతి . రాములు, ఏఎంసీ డైరెక్టర్, పత్తి. వెంకటేష్, సి హెచ్. శివమాలు, కోనాపురం. నాగరాజు, స్వామి, వెంకటయ్య పాల్గొన్నారు.

'వేముల వీరేశంను గెలిపించండి'



నవతెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేముల వీరేశమును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ స్టీరింగ్ కమిటీ సభ్యులు పన్నాల గోపాల్ రెడ్డి కోరారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో కరపత్రం ఆవిష్కరించిన తర్వాత విలేకరులతో మాట్లాడారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో వేముల వీరేశం చెయ్యి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో కమిటీ ప్రతినిధులు మంద రంజితరావు, నిమ్మల రాఘవులు, కె ప్రజ్యుమ్న రెడ్డి , దాడి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న ప్రతి పనీ పూర్తి చేస్తాం

- గ్రామ దేవతలు కూడా చిరుమర్తిని కోరుకుంటున్నారు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య

రామన్నపేట: నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని, అక్కడక్కడ పెండింగ్ లో ఉన్న పనులన్నింటిని రానున్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య తెలిపారు. శనివారం మండలంలోని కుంకుడుపాముల, ఎన్నారం, కక్కిరేణి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల కూడలి ప్రాంతంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ఆధ్వర్యంలోని ప్రభుత్వంలో రాష్ట్రంలో శాంతి నెలకొందని అభివృద్ధి శరవేగంగా సాగిందని ఆయన అన్నారు. గ్రామాలు సౌభాగ్యంగా ఉండాలంటే కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మూడవసారి అధికారులకు తీసుకురావాలని కోరారు. అందరికీ దళిత బంధు వస్తుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు చెరుకు సుధాకర్ గౌడ్, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం, ఆయా గ్రామాల సర్పంచులు బొక్క యాదిరెడ్డి, మెట్టు మహేందర్ రెడ్డి, పిట్ట కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు ఏనుగు పుష్పమ్మ వెంకటరెడ్డి, వేమవరం సుధీర్ బాబు, దోమల సతీష్, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బొక్క మాధవరెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, నాయకులు అంతటి రమేష్, బందెల రాములు, బొక్క పురుషోత్తం రెడ్డి, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, సాల్వేరు అశోక్, కొండూరు శంకర్, సోమనబోయిన సుధాకర్ యాదవ్, బద్దుల రమేష్, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సాధారణ ఎన్నికల ఏర్పాట్లను కట్టుదిట్టంగా అమలు చేయాలి

- జిల్లా ఎన్నికల పోలీసు అబ్జర్వర్ విపుల్ కుమార్

నవతెలంగాణ-భువనగిరిరూరల్



సాధారణ ఎన్నికలు -2023 ఏర్పాట్లను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లాకు నియమితులైన ఎన్నికల పోలీసు అబ్జర్వర్ విపుల్ కమార్ తెలిపారు. శనివారం నాడు ఆయన తనతో పాటు జనరల్ అబ్జర్వర్ సి.ఎన్.మహేశ్వరన్, ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ రాకేశ్ కుమార్ లతో కలిసి జిల్లా కలెక్టరేటు సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో సమావేశమై ఎన్నికల ఏర్పాట్లను, క్షేత్రస్థాయిలో బృందాల పనితీరును సమీక్షించారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో ఎన్నికల నియమావళి అతిక్రమించకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని, క్షేత్రస్థాయిలో వి.ఎస్.టి., వి.వి.టి, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్ఎస్టి బృందాలు పకడ్బందీగా పనిచేయాలని, పారదర్శకతతో కూడిన ఎన్నికల నిర్వహణకై పాటుపడాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే జెండగే, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను, పోలీసు బందోబస్తు ఏర్పాట్లు, చెక్ పోస్టుల నిర్వహణ, పోలింగ్ కేంద్రాలలో తీసుకుంటున్న భద్రతా చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, ఆలేరు రిటర్నింగ్ అధికారి, అదనపు కలక్టర్ జి వీరారెడ్డి, భవనగిరి రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ అమరేందర్, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

అవకాశవాద పార్టీలను మట్టి కరిపించాలి

- ప్రశ్నించే గొంతుకు పట్టం కట్టండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ప్రమీల

నవ తెలంగాణ -నకిరేకల్



అవకాశవాద పార్టీలను మట్టికరిపించాలని, ప్రశ్నించే గొంతు అయినా సీపీఐ(ఎం)కు ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల కోరారు. శనివారం నకిరేకల్ పట్టణంలో వివిధ వార్డులలో ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీపీఐ(ఎం)తోనే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయన్నారు. బూర్జువా పార్టీలకు సిపిఎం ముల్లకర్ర లాంటిదన్నారు. అవకాశ వాద పార్టీలకు గుణపాఠం చెప్పాలన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాటం చేసిందిసీపీఐ(ఎం)మాత్రమే అన్నారు. డబ్బులు సంపాదించుకొని ఆ డబ్బులు ఏం చేసుకోలో అర్థం కాకుండా ఓట్లు కొనుగోలు చేసే వాళ్లను ఓడించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని, దేశాన్ని రక్షించుకోవాలంటే బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలను గెలిపించకూడదన్నారు. కమ్యూనిస్టుల మనోభావాలు దెబ్బ తినే విధంగా ప్రసంగాలు ఇస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలను మభ్యపెట్టి కొత్త కొత్త హామీలతో అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరిస్తున్నారన్నారు. ప్రజల పక్షాన నిలిచే సీపీఐ(ఎం) అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజలు సీపీఐ(ఎం) ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, రాచకొండ వెంకట్ గౌడ్, నాయకులు వంటిపాక వెంకటేశ్వర్లు, మారయ్య బహు రోజు ఇందిరా, ఒంటెపాక కృష్ణ, లకపాక రాజు, బి. రాం బ్రహ్మాచారి, జానమ్మ, మంగమ్మ, దేవకమ్మ లతా పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమాలు అందని ఇల్లు లేదు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి

నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి



ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో సంక్షేమ పథాలు అందని ఇల్లు లేదని బీఆర్ఎస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అంతమ్మ గూడెం, ధోతి గూడెం , జిబ్లక్ పల్లి, దంతూర్, వంకమామిడి, ధర్మారెడ్డి పల్లి శివారెడ్డి గూడెం, జలాల్ పూర్, మెహర్ నగర్, భీమన పల్లి, కనుముక్కుల గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. తొమ్మిదిన్నరేండ్లలో తెలంగాణ రాష్ట్రం లో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి గురించి వివరించారు. గతంలో ప్రభుత్వాలు ఏ ఒక్కరికి లబ్దిచేకూరే సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టలేదన్నారు . నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీలకు చెందిన వారు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ నెల 30న ప్రతీ ఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశం సింగల్ విండో డైరెక్టర్ కందాల భూపాల్ రెడ్డి. రావుల శేఖర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి ఎంపీటీసీలు రావుల శ్రీదేవి శేఖర్ రెడ్డి బత్తుల మాదేవి, తదితరులు పాల్గొన్నారు .

బీసీలను మోసం చేసేందుకే డిక్లరేషన్ : బడుగుల

నవతెలంగాణ- నకిరేకల్



బీసీలను మోసం చేసేందుకే కాంగ్రెస్ పార్టీ మరో డిక్లరేషన్ ప్రకటించిందని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ విమర్శించారు. శనివారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలహీనపడిందన్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి రావాలని చూస్తుందన్నారు. పాత సీసాలో కొత్త సారా మాదిరిగా సారా మాదిరిగా ఈనాడు బలహీన వర్గాలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ ప్రకటించడం పట్ల ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ లోని అన్ని వర్గాలకు చేయూతనందిస్తూ వారి అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. బీసీల కుల గణన చేపట్టాలని ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేసినా నేటికీ అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్‌అధికారంలో వస్తే 13 మంది ముఖ్యమంత్రులు ఉన్నారని ఎద్దేవా చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే నలుగురు వ్యక్తులు ముఖ్యమంత్రి పదవి కోసం పాకులాడుతు న్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పదవుల కోసమే ఆరాట పడతారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా 12 స్థానాలను బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎల్లపు రెడ్డి సైదిరెడ్డి, నాయకులు పెండెం సదానందం, సోమ యాదగిరి, మురారి శెట్టి కృష్ణమూర్తి, రాచకొండ శ్రవణ్, రాచకొండ వెంకన్న, చెవుగొని శంకర్, బానోతు వెంకన్న, ఎస్.కె అమీర్ పాషా, దైద పరమేశం, మంగినపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ పది కిలోమీటర్ల మేర అభివృద్ధి చెందింది

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



గతంలో నల్గొండ 1 కిమీ. వరకే ఉండేదని కానీ నేడు నల్గొండ 10 కిమీ. వరకు అభివృద్ధి చెందిందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 47,33 వార్డుల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాల్ రెడ్డి రాకముందు, వచ్చిన తరువాత అనేలా నల్గొండ అభివృద్ధి చెందిందన్నారు.ఐదేళ్లలో నల్గొండలో 5 జంక్షన్ల అభివృద్ధి చేశామని తెలిపారు.వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేస్తే డబ్బు సంచులకు దాన్ని అమ్ముకున్న వ్యక్తులు ఇక్కడ ఉన్నారని వారే పార్టీలు మారారని విమర్శించారు.డొక్కు స్కూటర్ పై తిరిగేటోడు నేడు ఇన్నోవాలో తిరుగుతున్నాడని మండిపడ్డారు.పార్టీ మారిన స్థానిక కౌన్సిలర్ లు చేసినన్ని పైరవీలు ఎవరూ కూడా చేయలేదని, అంతా అవినీతేనని అందుకే కార్లు, బంగళాలు కొన్నారని దుయ్యబట్టారు.ఐటి చదివిన విద్యార్థులు ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు పోకుండా తల్లిదండ్రుల వద్దే ఉంటూ ఉద్యోగం చేసుకునేలా ఐటీ హబ్ ను నల్గొండలో ఏర్పాటు చేశామని తెలిపారు. పార్టీ మారిన కౌన్సిలర్ అబ్బా అనేలా భూపాల్ రెడ్డికి మెజార్టీ ఇచ్చి దెబ్బ కొట్టాలని అన్నారు. పైరవీలతో భారీగా సంపాదించి.. అది సరిపోదని అమ్ముడు పోయారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చకిలం అనిల్ కుమార్, సుంకరి మల్లేష్ గౌడ్ , మాలె శరణ్య , పట్టణ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, నవీన్ గౌడ్, పున్న గణేష్, మారగోని గణేష్ గౌడ్ , రామాలయం చైర్మన్ చకిలం వేణుగోపాల్, నాయకులు సంధ్యారాణి, డా.చెరుకు సుహాన్, సింగం లక్ష్మీ, జయప్రద , చింతల యాదగిరి, కో ఆప్షన్ సభ్యుడు , రంజిత్, సింగారపు విజయ్, పొగాకు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారంలో కుంభం అనిల్

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి పట్టణం లోని రాయగిరి భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి స్థానిక మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలను ప్రతి ఒక్కరికి వివరించారు. తొమ్మిదిన్నరేళ్ల నుండి కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేసారని , ప్రతీ ఇంటికి ఉద్యోగం, దళితులకి మూడెకరరాల భూమి , దళిత సీఎం అని అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధిని మర్చిపోయారని, అభివృద్ధి చేసే వాళ్లకి మాత్రమే అవకాశం ఇవ్వాలని ఆభివృద్ధి కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. బత్తిని సంపత్ గౌడ్,శాగంటి రామ్ చందర్, వడ్లోజు రాజయ్య కాంగ్రెస్ లో చేరగా వారికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాయగిరిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ , టీపీసీసీ డెలిగేట్ తంగెల్లపల్లి రవికుమార్ ,భువనగిరి పట్టణ ప్రజాప్రతినిధులు, ముఖ్య పార్టీ నాయకులు,మండల ఇంచార్జులు ,మండల సీనియర్ నాయకులు,మహిళ విభాగం సభ్యులు,యువజన విభాగం నాయకులు ,బూత్ కమిటీ కన్వీనర్లు,కో కన్వీనర్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే భార్య అంత్యక్రియలో కుంభం

భువనగిరి మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నర్సింహా రెడ్డి సతీమణి కొమ్మిడి సుకన్య శుక్రవారం రాత్రి చనిపోగా, భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి బ్రాహ్మణపల్లి గ్రామంలో జరిగిన అంత్యక్రియలో పాల్గొని వారి పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు.

మిర్యాలగూడ పట్టణాభివృద్ధే ధ్యేయం...

- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణాన్ని అన్నిరంగా ల్లోనూ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. శనివారం పట్టణంలోని సుందర్ నగర్, రంగ్రీజ్ బజార్, మెయిన్ బజార్, రంగన్న కాలనీ, ముత్తిరెడ్డి కుంట, వినోభానగర్, అశోక్ నగర్ ప్రాంతాల్లో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ప్రగతి యాత్రతో ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి ప్రతి కాలనీలో డప్పు చప్పుళ్లతో, మంగళహారతులతో, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ప్రచారానికి యువకులు, మహిళలు, వృద్ధులు, పార్టీ అభిమానులు, నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. ప్రచారంలో ఆయనమాట్లాడుతూ పట్టణ ప్రజానికానికీ మెరుగైన మౌలిక సదుపాయాలు, మిర్యాలగూడ పట్టణంలో సాగర్ రోడ్డు, నల్లగొండ రోడ్డు, ఖమ్మం రోడ్డు విస్తరణ పనులు చేపట్టి సుందరంగా తీర్చిదిద్దాం. రాజీవ్ చౌక్, నల్లగొండ బైపాస్ రోడ్డులోని వై జంక్షన్, తడకమళ్ల, ఈదులగూడ జంక్షన్ లు ఎంతో సుందరంగా తీర్చిదిద్దామన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో సిమెంటు రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం చేపట్టామన్నారు. అన్నిసామాజిక వర్గాల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. ఇదే అభివృద్ధి, సంక్షేమం కొనసాగించలంటే మరోసారి కారు గుర్తుకు ఓటేసి, భాస్కర్ రావును గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, వైస్ చైర్మెన్ కుర్ర విష్ణు, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.





మునుగోడును అభివృద్ధి చేశాను..మరోసారి అవకాశమివ్వండి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మునుగోడును అభివృద్ధి చేశానని మరోసారి అవకాశమివ్వాలని బీఆర్ఎస్ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కేసారం,నేలపట్ల,కుంట్లగూడెం మందోల్లగూడెం,ఎస్.లింగోటం,అంకిరెడ్డిగూడెం బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బతుకమ్మలతో మహిళలు కోలాటాలతో గ్రామాలలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి బ్రహ్మరథం పడుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడును అభివృద్ధి చేశాను.మరొకసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మునుగోడు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీనిచ్చారు. కెసిఆర్ హయంలోనే మునుగోడు మరింత అభివృద్ధి చెందిందని మరొకసారి గెలిపించి మునుగోడులో మిగిలిపోయిన పనులు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె రవికుమార్ గౌడ్, బీఆర్ఎస్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్.మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, పీఏసీఎస్ఎస్ చైర్మెన్ చింతల దామోదర్ రెడ్డి, సర్పంచులు కుర్నారి సైదులు వేణుగోపాల్,రిక్కల ఇందిరసత్తిరెడ్డి,మిర్యాల పారిజాత,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు,మాజీ సర్పంచులు మల్లేష్ గౌడ్,అల్మాసిపేట కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాతంత్ర వామపక్ష అభ్యర్థులను గెలిపించండి

- మతతత్వ బీజేపీని ఓడించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-తుంగతుర్తి



మతతత్వ బీజేపీని ఓడించి ప్రజాతంత్ర వామపక్ష అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి మండల కార్యదర్శులు,జిల్లా కమిటీ సభ్యుల సంయుక్త సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఎన్నికలు రాగానే ప్రజల వద్దకు వచ్చి ఆచరణకు సాధ్యం కానీ హామీలను ఇచ్చే మోసపూరిత నాయకులకు ఓట్లు వేయొద్దన్నారు. ప్రజా సమస్యల మీద నిరంతరం పోరాడుతూ ప్రజల కోసం పనిచేస్తున్న వారికే తమ మద్దతు ప్రకటించాలని కోరారు.గతంలో ఎన్నికల్లో అనేక రకాలైన వాగ్దానాలిచ్చి ఏ ఒక్కటి అమలు చేయకపోగా, ఇప్పుడొచ్చి కొత్త హామీలను ఇస్తున్న నాయకులను నిలదీయాలన్నారు.రాష్ట్రంలో నెలకొన్న ప్రధాన సమస్యలు, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రిస్తూ నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేస్తూ రైతాంగానికి మద్దతు ధరను ప్రకటించాలని కోరారు. ఉపాధి హామీ అమలు కాంట్రాక్టు ఉద్యోగులకు పర్మినెంట్ చేయడం పనికి తగ్గ వేతనాలు అమలు చేయాలి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.ఈప్రధానమైన సమస్యల కోసం మేనిఫెస్టోలో పెట్టి అమలు చేసే విధానానికి మద్దతు పలకాలనివిజ్ఞప్తి చేశారు.వాళ్ళిచ్చే డబ్బు,మద్యం కోసం మోసపోయి ప్రజల జీవితాలతో ఆడే వ్యక్తులను ఓడించాలని తమ పార్టీ కోరుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, చెరుకు యాకలక్ష్మి ,కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్‌రెడ్డి, పులుసు సత్యం, మండలకార్యదర్శులు కడియంకుమార్, వజ్జె శ్రీను, కల్లేపల్లి భాస్కర్,ఉప్పలయ్య పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలందరికీ ఇండ్లు కట్టిస్తా

- 60 ఏండ్ల కాంగ్రెస్‌హయాంలో ఒరిగిందేమీ లేదు
- బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్



తాను గెలిచిన తర్వాత నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టించే బాధ్యత నాదేనని బీఆర్ఎస్ సూర్యాపేట అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.మండలంలోని అనంతారం, అన్నారం, అన్నారం బ్రిడ్జి, నారాయణగూడెం, నాగులపహాడ్ గ్రామాల్లో శనివారం ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 ఏండ్ల కాంగ్రెస్ హయాంలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, గత పాలకుల హయంలో అన్ని ఉండి ఆగమయ్యాయని ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆ నాయకులకు పదవులు మాత్రమే వస్తాయని, బీఆర్ఎస్‌కు వేసే ఓటుతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.కాంగ్రెస్, బీజేపీ పాలిత కర్నాటక,మహారాష్ట్ర, గుజరాత్లో ఇచ్చే కరెంట్ 3 నుండి 6 గంటలేనన్నారు. నల్లగొండ కాంగ్రెస్ నాయకుల చేతగాని తనంవల్లే వరుసగా ఏడేండ్లు ఎడమకాలువ ఎండి పోయిందన్నారు. వరుసగా పంటలకు సాగునీరు రావడంతో ఆంధ్రాలో ఎకరం అమ్ముకొని తెలంగాణలో 10 ఎకరాలు కొనే రోజులు పోయి, తెలంగాణలో ఎకరం అమ్ముకొని ఆంధ్రాలో 100 ఎకరాలు కొనే రోజులు వచ్చాయని తెలిపారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరించారు.అనంతరం వివిధ పార్టీలకు చెందిన వారు బీఆర్ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.అంతకుముందు ఆయనకు యువకులు బైక్‌ర్యాలీలతో స్వాగతంపలికారు. మహిళలు మంగళ హారతులతో ఆత్మీయ ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి డైరెక్టర్ ఒంటెద్దు నర్సింహారెడ్డి,ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య, మండలఅధ్యక్షులు దొంగరి యుగంధర్, పీఏసీఎస్ చైర్మెన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతి పరంధాములు, కట్లనాగార్జున, పొదిలనాగార్జున, దంతాల వెంకన్న, మండాది నగేష్, కొండ జానకిరాములు పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసగించిన కేసీఆర్

- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టెజానయ్యయాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట



నిరుద్యోగులకు సీఎం కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశాడని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టెజానయ్యయాదవ్ అన్నారు. సాక్షర భారతి కోఆర్డినేటర్లు, కంటి వెలుగు ఆప్టోమ్స్ శనివారం స్థానిక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంటికొక ఉద్యోగం ఇస్తానని చెప్పి మోసం చేసిందన్నారు.అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలు, కాంట్రాక్టు ఉద్యోగాలు పర్మినెంట్ చేస్తానని చెప్పి వాటి గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తంచేశారు. లక్ష ఉద్యోగాల నియామకాలు చేపడతామని నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు .సూర్యాపేట నియోజకవర్గం లోని ప్రజలతో వచ్చిన ఆదాయాన్ని సమకూర్చుకొని మంత్రి జగదీశ్‌రెడ్డి నాగారంలో 100 ఎకరాలు కొనుగోలు చేసుకున్నారని ఆరోపించారు.అధికార దుర్విని యోగానికి పాల్పడ్డాడే తప్పా పేదలకు అభివృద్ధికి చేసిందేమీ లేదన్నారు. నిరుద్యోగులంతా ఏకమై బహుజన పార్టీ ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో కౌన్సిలర్ ధరావత్ నిలాబాయి లింగానాయక్, చాంద్‌పాషా, మిడతనపల్లి సురేష్, నకిరేకంటి వెంకట్, ఇట్టిమల్ల లక్ష్మయ్య, దాసరి శ్రీను, పేరుమల సునీత, బయ్యాలింగేశ్వర, బాలకోటి, కొమరయ్య, కృష్ణ, మధు, సరిత, రవి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలోనే నియోజకవర్గ అభివృద్ధి

- నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా..ఆశీర్వదించండి
- బీఆర్ఎస్ అభ్యర్తి గాదరి కిశోర్‌కుమార్

నవతెలంగాణ-తుంగతుర్తి



కేసీఆర్ పాలనలోనే తుంగతుర్తి నియోజక వర్గం అభివృద్ధి చెందింది.తాను తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని ఆశీర్వదించి గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరికిశోర్‌కుమార్ కోరారు.శనివారం తుంగతుర్తి మండలంలోని ఏనకుంటతండా, మానాపురం, రావులపల్లి, రావులపల్లితండా, బాపనబాయి తండా, గొట్టిపర్తి,వెంపటి, కాశీతండా, సింగారం తండా గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గాదరి మాట్లాడారు.నియోజక వర్గంలో అభివృద్ధి, సంక్షేమపథకాలు కొనసాగాలంటే మరోసారి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.తుంగతుర్తిని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత తనదేనని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామగ్రామాన సీసీరోడ్లు వేసిన ఘనత కేసీఆర్‌దేనినానరు.గత పాలకుల నిర్లక్ష్యం వలన తుంగతుర్తి ప్రాంతం విద్యా, వైద్య రవాణా, వ్యవసాయం మొదలగు అన్ని రంగాలలో వెనకబడడమే కాకుండా కక్షలు, రౌడీయిజంతో ఈ ప్రాంతం రక్తపు టేరులను పారించిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందని ఆరోపించారు. రాష్ట్రానికి కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అన్నారు.ఈ క్రమంలో బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగంధర్‌రావు,ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్, డీసీసీబీ చైర్మెన్ గుడిపాటిసైదులు, మాజీ వ్యవసాయ కమిటీ చైర్మెన్ పులుసు యాదగిరిగౌడ్, సర్పంచులఫోరం మండలఅధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ కేతిరెడ్డి గోపాల్‌రెడ్డి, మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య, గొట్టిపర్తి ఎంపీటీసీ కేతిరెడ్డిలతా విజయకుమార్‌రెడ్డి, సర్పంచ్ చందా వెంకన్న పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
ఆదివారం | నవంబర్12, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ అంటే దోచుకోవడమే

- ఆ పార్టీ మాయమాటలు నమ్మొద్దు
- కేసీఆర్ పై ప్రజలకు నమ్మకం
- మరోసారి ఆశీర్వదించండి అండగా ఉంటా
- ఎమ్మెల్యే అభ్యర్థి గొంగడి సునీత



నవతెలంగాణ-బొమ్మలరామారం

దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో ఆ పార్టీ నాయకులు ప్రజా ధనాన్ని దాచుకోవడం, దోచుకోవడమే చూశామని బీఆర్ఎస్ అభ్యర్థి, గొంగడి సునీత అన్నారు. గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగడి సునీతకి డప్పు చప్పుళ్ళు మంగళహారతులతో, గాజా మాలతో పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరయ్యారు.గ్రామ సమస్యలను గొంగడి సునీత ఈ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించారు. మండలంలో ఫకీర్ గూడెం, మేడిపల్లి, మైలారం, మైలార క్రింది తండా, తిరుమలగిరి, కాజీపేట, యావపూర్ తండా, బండకాడి పల్లి, పలు తండాలో శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి సునీత మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేస్తానని ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.చేసేదే చెప్తానని మాయమాటలు చెప్పి మాయమయ్యే వ్యక్తులకు ఓటు వేసి తరువాత పరేషాన్ కావద్దని సూచించారు. తను ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని హామీ ఇచ్చారు.సీఎం కేసీఆర్ పాలనలో పల్లెలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండని వ్యక్తులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. ప్రజలు ఆలోచించి సరైన అభ్యర్థిని ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలన్నారు.తన చివరి శ్వాస ఉన్నంత వరకు ప్రజల కోసమే పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లుర్తి రామ చంద్రారెడ్డి, ఎంపీపీ సుధీర్ రెడ్డి,మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, సింగిల్ విండో చైర్మెన్ బాల్ నరసయ్య, సర్పంచులు గణేష్, గోవింద్ గౌడ్, అరుణ ఆనంద్, నునవత్ అశోక్ నాయక్, శ్రీనివాస్ నాయక్, ఎంపీటీసీ బోయిని లత నరసింహ,నాయకులు, మచ్చ శ్రీనివాస్ గౌడ్ , గొడుగు చంద్రమౌళి,గుర్రాల లక్ష్మారెడ్డి,జూపల్లి భరత్, కట్ట శ్రీకాంత్, బోనకూరు మల్లేష్, కుమార్ నాయక్, శేఖర్ నాయక్,రాజన్ నాయక్,మన్నె శ్రీధర్, తూముకుంట గణేష్, కొండ్ర సాయికుమార్, బుడమ వెంకటేష్, నరేందర్, రాజు యాదవ్ , తదితరులు పాల్గొన్నారు.

శేఖర్ రెడ్డిని ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- పైళ్ల వనిత



నవతెలంగాణ- వలిగొండ రూరల్

ఈ నెల 30 వ తేదీన జరుగనున్న అసంబ్లీ ఎన్నికల్లో భువనగిరి బిఆరెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి పైళ్ల వనిత అన్నారు.శనివారం మండలంలోని అరూర్,జంగారెడ్డిపల్లె గ్రామాలలో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి తోపాటు శేఖర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ, వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే గా గెలిపిస్తే ఇంకా పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు చిట్టెడి జయమ్మ జనార్దన్ రెడ్డి, శివరాత్రి ఎల్లమ్మ, చిట్టెడి వెంకట్ రాం రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి,పనుమటి మమత,మర్రి వెంకటేశం,బాల్ శంకర్,జక్కిడి శ్రీనివాస్ రెడ్డి, జినుకల దానయ్య,బండ నరేష్, శ్రీనివాస్, శివరారాత్రి నర్సింహ, వేణు, నరేందర్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.



డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కౌంటింగ్ సెంటర్ల పరిశీలన

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని అరోరా ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ సెంటర్ల ఏర్పాట్లను జనరల్ అబ్జర్వర్ సి.ఎన్.మహేశ్వరన్, పోలీసు అబ్జర్వర్ విపుల్ కుమార్, ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ రాకేశ్ కుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా ఎన్నికల అధికారి హనుమంత్ కే. జెండగే. డిప్యూటీ పోలీసు కమోషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ. భాస్కరరావు, ఆలేరు రిటర్నింగ్ అధికారి, అదనపు కలక్టర్ వీరారెడ్డి, భువనగిరి రిటర్నింగ్ అధికారి, ఆర్.డి.ఓ. అమరేందర్, పంచాయితీరాజ్, విద్యుత్, సర్వేల్యాండ్ రికార్డు, పోలీసు అధికారులు ఉన్నారు.

ఆలేరులో ఇండోర్ స్టేడియంలో పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్

భువనగిరిరూరల్: ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆలేరు లోని ఇండోర్ స్టేడియంలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాట్లను జనరల్ అబ్జర్వర్ సి.ఎన్. మహేశ్వరన్, పోలీసు అబ్జర్వర్ విపుల్ కుమార్, ఎక్స్ పెండీచర్ అబ్జర్వర్ రాకేశ్ కుమార్ సందర్శించి బందోబస్తు ఏర్పాట్లును శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి హనుమంతు కే జెండగే, డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర, ఆలేరు రిటర్నింగ్ అధికారి, అదనపు కలక్టర్ జి వీరారెడ్డి, అధికారులు ఉన్నారు.

గాదరి కిశర్ కుమార్‌ను గెలిపించాలని ప్రచారం



నవతెలంగాణ-అడ్డగూడూర్

మండల పరిధిలోని లక్ష్మీదేవి కాల్వ. గ్రామంలో శనివారం పీఏసీఎస్ చైర్మెన్ పొన్నాల వేంకటేశ్వర్లు అధ్వర్యంలో బీఆర్ఎస్ తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి. వెంకటేశ్వర్లు లక్ష్మీదేవికాలువ గ్రామశాఖ అధ్యక్షుడు, ఎంపీటీసీ చిగుళ్ల ఉపేంద్ర రమేష్, టి.అర్.ఎస్.పార్టీ సీనియర్ నాయకులు, టి.అర్.ఎస్ కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

గొంగిడి సునీతను గెలిపించాలని ప్రత్యేక పూజలు



నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు మండలం పటేల్ గూడెంలో దుర్గమ్మ దేవాలయంలో ఆలేరు అసెంబ్లీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి ఆలేరు నియోజకవర్గ సెక్రెటరీ జనరల్ బండ. జహంగీర్, గ్రామ ప్రధాన కార్యదర్శి వస్పరి. ఐలయ్య, ఉపాధ్యక్షుడు పిల్లుట్ల .కుమార్, బీఆర్ఎస్వి గౌరవ అధ్యక్షుడు మామిడాల.కుమార్, బిఆర్ఎస్వి గ్రామ అధ్యక్షుడు బంద్రు. గణేష్, యువజన నాయకుడు ఏవితే.శ్రీశైలం, బీఆర్ఎస్ నాయకుడు గ్యార. సూర్యనారాయణ, బిఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు గ్యార. శోభారాణి,మామిడాల. భాస్కర్, ఆలేరు మండల యువజన విభాగం సెక్రెటరీ బండ. రమేష్, మామిడాల. సంపత్ , నాయకులు భూతరాజు కనకరాజు,ఏనుగు సంపత్ రెడ్డి, బిఆర్ఎస్వి ఆర్గనైజేషన్ సెక్రెటరీ గ్యార .దిలీప్, గ్యార.కుమార్, పొనమ్మ. మాహేందర్, బంద్రు. శ్రీశైలం, బ0ద్రు. నరసయ్య ,గ్యార. రాజు, గ్యారా .చంద్రయ్య, గ్యార. కుమారస్వామి, గ్యార. పద్మ, గ్యార. విజయ, గ్యార. అంజమ్మ, గ్యార. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మరోసారి మోసం చేసే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారము వంక మామిడి గ్రామాలలో కాంగ్రెస్ అధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేశం సామ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ లను ప్రజలకు వివరించి మీ అమూల్యమైన ఓటును భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలని ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు భువనగిరి గడ్డ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్నారని అన్నార కెసిఆర్ ప్రభుత్వం దళితులకు మూడెకరాలు డబుల్ బెడ్ రూములు దళిత బంధు రైతు ఏ ఒక్కరికి అందలేదన్నారు మాయమాటలు చెప్పి ఎన్నికలలో గట్టెక్కే తప్ప ప్రజలను బాగు చేయడానికి కాదన్నారుఈ ఎన్నికలలో రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని ఆయా గ్రామాలలో వివిధ పార్టీలకు చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో సామ మధుసూదన్ రెడ్డిసింగల్ విండో డైరెక్టర్ సామ మోహన్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

కాంగ్రెస్‌లోచేరిన గూడూరు, అర్బన్ కాలనీ యువకులు



నవ తెలంగాణ- భువనగిరిరూరల్

బీబీనగర్ మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, బి ఆర్ ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బింగి శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు అంకర్ల అశోక్, భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జన సత్యనా రాయణ, గూడూరు గ్రామ వార్డు సభ్యులు ఈసారపు బాల రాజులు శనివారం భువనగిరి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి కుంభ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ భువనగిరి నియోజకవర్గాన్ని అవకాశం ఇస్తే అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఒకసారి చేయి గుర్తుకు ఓటు వేసి తమను ఆశీర్వదించాలని కోరారు.పట్టణంలోని అర్బన్ కాలనీకి చెందిన 15, 16 వార్డుల చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారి లో బొజ్జ సాయి కిరణ్, బడుగు శివ, బింగి ఉదయ్, మొద్దే సాయి, చామకూర బన్నీ, మిరి యాల పవన్, విక్రమ్, దీపక్, సందీప్, శివ, శ్రీ వర్ధన్, బడుగు రాజు, ప్రణయ్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి తాజుద్దీన్, జగదీష్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో శనివారం బహదూర్ పేట బి ఆర్ ఎస్ పార్టీ, ఆలేరు నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరికలు జరిగాయి. కూళ్ళ. అంజయ్య, కూళ్ళ. బిక్షపతి, కొలనుపాక.వెంకటేష, వట్టి పల్లి. రాజు, షీలా. సిద్దులు , కొంతమందికి ఐలయ్య పార్టీ కండువాలు వేసి ఆహ్వానం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా కార్యదర్శి ఎగిడి. మల్లయ్య, కుల. సిద్దులు, కూల.నరసింహులు, వట్టిపెల్లి. సిద్ది మల్లయ్య కార్యకర్తల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ని గెలిపిస్తాయి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల కొరకు, పేదరికంని నిర్మూలించాలని సంకల్పంతో, ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని , పురపాలక సంఘంచైర్మెన్ వస్పరి. శంకరయ్య, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్, పోరెడ్డి. శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో శనివారం ఆ పార్టీ ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని మూడవసారి గెలిపించాలని కోరుతూ , ప్రచారంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. అమలు కాని హామీలు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ కట్టు కథలు చెబుతుందని వివరించారు. ఈ సమావేశంలో పెద్ద ఉప్పలయ్య, మజార్, బాలకృష్ణ కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
ఆదివారం | నవంబర్ 12, 2023 | www.navatelangana.com

కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కేంద్ర ఎన్నికల పరిశీలకులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లాలో ఆరు అసెంబ్లీ నియోజక వర్గాలకు జరుగుతున్న ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లను కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలకులు పరిశీలించారు.శనివారం తిప్పర్తి మండలం అని శెట్టి ధుప్పల పల్లి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాం లో ఎన్నికల కౌంటింగ్ సెంటర్ లో అరు నియోజకవర్గాల ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లు కేంద్ర ఎన్నికల సంఘం సాధారణ పరిశీలకులు కె.బాల సుబ్రహ్మణ్యం,అవినాష్ చం పావత్, అర్.కన్నన్, ఎన్నికల వ్యయ పరిశీలకులు సతీష్ గురు మూర్తి,డిఎం.నిమ్జే ,సంతోష్ కుమార్, పోలీస్ పరిశీలకులు విజయ్ సింగ్ మీనా,వినయ్ ఖన్నాలు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అర్వి.కర్ణన్,ఎస్పి.అపూర్వ రావు, రాజకీయ పార్టీ ల ప్రతినిధులతో కలిసి కౌంటింగ్ హాల్ ల ఏర్పాట్లు,స్ట్రాంగ్ రూం లు,ఇతర ఏర్పాట్లు పరిశీలించారు.జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అర్వి.కర్ణన్ కౌంటింగ్ కేంద్రం లో చేపట్టిన ఏర్పాట్లు వారికి వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలకులు రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు. సువిధ ద్వారా సింగిల్ విండో పద్దతి న



వాహనాలు,ర్యాలీ లు,సమావేశాలకు అనుమతి లు ఇతర విషయాల పై వారి తో చర్చించారు.కార్యక్రమం లో పంచాయతీ రాజ్ ఎస్ఈ తిరుపతయ్య, ఎస్పిడిసిఎల్ఎస్ఈ.చంద్ర మోహన్,సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి.శ్రీనివాసులు, డిపిఅర్ఓ శ్రీనివాస్,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

హామీలు ఎందుకు అమలు చేయలేదో చెప్పాలి

- ఓట్లడిగే రాజకీయ పార్టీలు ఐదు గ్యారంటీలు ఇవ్వాలి
- కేజీ కేఎస్ జిల్లా అధ్యక్ష కార్య దర్శులు కొండావెంకన్న, సీతా రాములు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కల్లుగీత కార్మికులకు బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన 5 హామీలు ఎందుకు అమలు చేయలేదో సమాధానం చెప్పాలి. ఓట్లు అడిగే రాజకీయ పార్టీలు గీత కార్మికులకు ఐదు గ్యారంటీలు ఇవ్వాలని కేజీకేఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండా వెంకన్న సిహెచ్ సీతారాములు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.గీతా కార్మికుల సమస్యల పరిష్కరించాలని ఆర్థిక మంత్రి హరీష్ రావు, ఐటి శాఖ మంత్రి కేటీఆర్ , ఎక్సైజ్ మినిస్టర్ శ్రీనివాస్ గౌడ్ లు వివిధ సందర్భాల్లో జరిగిన సభలలో గీత కార్మికులకు ఐదు హామీలు ఇచ్చారని, అయితే వాటిలో ఏ ఒక్కటి కూడా అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు, ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాలు నిర్వహించా మని, అయినా వారి నుండి ఎలాంటి సమా ధానం రాలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్నికల సందర్భంగా నైనా ఎందుకు ఇవ్వలేకపోయారో సమాధానం చెప్పి ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు.

ఇక ప్రచార హోరు..

మొదటిపేజీ తరువాయి...

ఇప్పటికే నియోజకవర్గాన్ని చుట్టేశారు. గ్రామాల వారీగా చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను వివరిస్తూ దూసుకెళ్తున్నారు. గ్రామాల్లో తమ వెంట వచ్చిన ఓటర్లకు డబ్బులు ఇస్తూ తమకు ప్రజాబలం ఉందంటూ నిరూపించుకునేందుకు పాకులాడుతున్నారు. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ సిపిఎం బిజెపి అభ్యర్థులను ఆలస్యం ఖరారు చేయడం వల్ల ప్రచారంలో వెనుకబడిపోయారు. ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రచార షెడ్యూల్ తయారు చేసుకుంటున్నారు. పాదయాత్రలు కాకుండా ప్రచార రథాల ద్వారా ప్రజలకు వెళ్లాలని సిద్ధమవుతున్నారు. పండుగ తర్వాత ప్రచారం వేగవంతం చేసేందుకు సిద్ధమవుతున్నారు.

సామాజిక కులాల వారిగా దావతులు

ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు సామాజిక కులాలపై దృష్టి పెట్టారు. నియోజవర్గంలో కులాలు వారిగా ఉన్న ఓట్ల వివరాలు సేకరించి వారిలో ఉన్న నాయకులను గుర్తించి మందు విందు ఇస్తూ దావతులు చేస్తున్నారు. వీరితోపాటు ఆయా రంగాలలో పనిచేస్తున్న కార్మికులను ప్రత్యేకంగా ఆహ్వానించి దావతులు ఇస్తూ అనేక హామీలు గుప్పిస్తూ వారిని మచ్చుకా చేసుకునే పనిలో నిమజ్ఞమయ్యారు. ఎన్నికలతో సహకరించాలని తమను గెలిపిస్తే అది చేస్తాం, ఇది చేస్తామని భరోసా ఇస్తున్నారు. అవసరమైతే ఓటు కూడా డబ్బులు ఇస్తామని ఎలాగైనా తమకే ఓటు వేసి గెలిపించాలని ప్రాధేయ పడుతున్నారు. ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ ను కొనుగోలు చేసేందుకు అభ్యర్థులు భైరసారాలు మొదలుపెట్టారు.

కండువాలు మార్చుకుంటున్న నాయకులు

టికెట్ కోసం ఆశించిన వారు, పార్టీలో ప్రాధాన్యత లేని వారు పార్టీలు మారేందుకు సిద్ధమవుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో టికెట్ కేటాయింపుకు ముందు పార్టీ ఫిరాయింపులు జోరుగా సాగాయి. టికెట్ రానివారు ఇప్పుడు పార్టీలు మారెందుకు ప్రయత్నిస్తున్నారు. మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పాల్వాయి స్రవంతి కాంగ్రెస్ పార్టీని వీడి శనివారం అధికార బీఆర్ఎస్ పార్టీలో చేరారు. టికెట్ ఆశించి నిరాశ ఎదుర్కోవడంతోపాటు తనను రాజకీయంగా అనగదొక్కాలని చూస్తున్న రాజగోపాల్ రెడ్డికి టికెట్ ఇవ్వడంతో అసంతృప్తి గురై పార్టీ మారారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరుడుగా ఉన్న పటేల్ రమేష్ రెడ్డి చివరి వరకు టికెట్ కోసం విశ్వ ప్రయత్నాలు చేశారు టికెట్ రాకపోవడంతో కడతడి పెట్టుకున్నారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి నామినేషన్ వేశారు. ఉపసంహరణకు గడువు ఉండడం వల్ల ఆయన పార్టీ మారే అవకాశం ఉందని ఆ నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే ఆ జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డితో చర్చలు జరిపారని త్వరలోనే అధికార పార్టీలో చేరుతారని ప్రచారం జరుగుతుంది. మిర్యాలగూడ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ ఆశించి రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన స్కైలాబ్ నాయక్ ప్రస్తుతం అధికార బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే భాస్కర్ రావు పై అసంతృప్తిగా ఉండడం వల్ల గత కొన్ని నెలలుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఎమ్మెల్యే భాస్కరరావు నేరుగా వెళ్లి బుజ్జగించిన ఫలితం లేకుండా పోయింది. ఈమెతో పాటు ఓ ఎంపీపీ ఎంపీటీసీలు సర్పంచులు పెద్ద ఎత్తున త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం కనిపిస్తుంది. అదేవిధంగా అధికారం బీఆర్ఎస్ పార్టీలో కౌన్సిలర్లు కూడా కాంగ్రెస్‌లో చేరుతారనే ప్రచారం జరుగుతుంది.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై గట్టి నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల సిబ్బంది కి శిక్షణా కార్యక్రమాలు అత్యంత ముఖ్యమని,శిక్షణా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అర్వి.కర్ణన్ జిల్లాలో ఎన్నికల నిర్వహణకు తీసుకున్న చర్యల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.నామినేషన్ గడువు శుక్రవారం తో ముగిసిందని,నామినేషన్ వేసిన అభ్యర్థుల ఫారాలను ఈ నెల 13 న స్క్రుటినీ చేయ నున్నట్లు తెలిపారు. ఈ నెల 15న అభ్యర్థులు ఉపసంహరణకు గడువు ఉందని తెలిపారు. ఈ నెల 30న ఉదయం 7 గంటల నుండి సాయంత్రము 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.డిసెంబర్ 3 తేదీన ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తామన్నారు. జిల్లాలో నవంబర్ 1 నాటికి మొత్తం 14,45,855 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 1766 పోలింగ్ స్టేషన్లో ఉండగా, పట్టణ ప్రాంతాల్లో 356, గ్రామీణ ప్రాంతాల్లో 1410 ఉన్నట్టు తెలిపారు. అంతేగాక ఓటింగ్ శాతం పెంచటానికి ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు, ప్రతి నియోజకవర్గనికీ 5 పోలింగ్ స్టేషన్ల చొప్పున ఆరు నియోజక వర్గాలలో మొత్తం 30 పోలింగ్ కేంద్రాలు మహిళలు నిర్వహిస్తారని తెలిపారు.నియోజకవర్గం కు ఒకటి చొప్పున అరు నియోజకవర్గాల్లో అరు పోలింగ్ కేంద్రాలు పిడబ్ల్యుడి సిబ్బంది నిర్వహిస్తారని, నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం అరు నియోజక వర్గాల్లో 6 పోలింగ్ కేంద్రాలు యువత నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాలో మొత్తం 521 పోలింగ్ కేంద్రాలు క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు గా గుర్తించినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు ఆరు నియోజకవర్గ కేంద్రాలలో ఇప్పటికే పోలింగ్ సిబ్బందికి మొదటి దశ, రెండవ దశ ద్వారా ఎన్నికల సిబ్బందికి ట్రైనింగ్ ఇచ్చినట్టు తెలిపారు. 3వ ట్రైనింగ్ కు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫామ్ 12 డి ద్వారా 80 సంవత్సరాలకు పైబడిన వృద్ధులకు, వికలాంగులకు, కోవిడ్ పేషెంట్లకు,పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంటి నుండి ఓటు వేసే సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి,ఎసెన్షియల్ సర్వీస్ ఓటర్లకు నియోజకవర్గ కేంద్రాల్లో పేసిలిటేషన్ సెంటర్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా పట్టుబడిన నగదు,బంగారు,వెండి ఇతర వస్తువులు 226 కేసులకు సంబంధించి 33 కోట్ల 85 లక్షల 95 వేల 263 రూ.లు గాను 224 కేసుల్లో 33 కోట్ల 83 లక్షల 46 వేల 263 విలువ గల నగదు,వస్తువులు కమిటీ ఆధారాలు పరిశీలించి విడుదల చేసినట్లు వివరించారు.జిల్లాలో ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు సంబంధించి సి.విజిల్ ఆప్ ద్వారా 303 పిర్యాదులు రాగ పరి ష్కారం చేసినట్లు తెలిపారు.

ఎస్పీ అపూర్వరావు మాట్లాడుతూ, జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలలో ఆర్వో ఆఫీసుల వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తు చర్యలను ఇప్పటికే పూర్తి చేసినట్టు వివరించారు. ప్రతి నియోజకవర్గానికి డీఎస్పీ సాయి అధికారి ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తున్నట్టు తెలిపారు. పోలీస్ శాఖ తరపున ప్లైయింగ్ స్క్వాడ్ లు, చెక్ పోస్టు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలీస్ బందోబస్తుకు సెంట్రల్ ఫోర్స్‌తో కలిసి పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. సమావేశం అనంతరం కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన ఎలక్షన్ కంట్రోల్ రూమ్‌ను ఎన్నికల పరిశీలకులు తనిఖీ చేశారు. ఇప్పటివరకు ప్రజలు 1950 ద్వారా వచ్చిన ఫిర్యాదుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

నీతి.. నిజాయితీకి ఓటు వేయండి

మొదటిపేజీ తరువాయి...

పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల వాటర్ ట్యాంకులు, రోడ్డు నిర్మాణాలు, వ్యవసాయ నీటి కాలువలు కోసం ఎన్నో ఆందోళన కార్యక్రమాలు ఇలా ప్రజల కోసం నిత్యం పోరాటాలు చేసి జైలు జీవితం గడిపిన అనుభవం తనకు ఉందన్నారు. నీతి.. నిజాయితీగా బతకడం కోసం సీపీఐ(ఎం) పార్టీలో కంకణ బద్ధునై, ప్రజల సేవ కోసమే అనునిత్యం కృషి చేస్తానని అన్నారు. ప్రస్తుతం పోటీ చేసి ప్రజల ముందుకు వచ్చిన నాయకులందరూ డబ్బుల సంచులతో వచ్చి గెలిచిన తర్వాత అంతకు రెట్టింపు సంపాదించుకునే పనిలో ఉంటారని అలాంటివారికి ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరు వెంకటరమణారెడ్డి, ఎండి. సలీం, తుమ్మల పద్మ, సీపీఐ(ఎం) తిప్పర్తి మండల కార్యదర్శి మన్నెం బిక్షం, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు భీరెడ్డి సీతారాం రెడ్డి, మాడుగుల పల్లి సహాయ కార్యదర్శి శ్రీకర్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, సీఐటీయు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్, ఆ పార్టీ మండల నాయకులు గండమల్ల రాములు, ఆకిటి లింగయ్య, పరశురాములు మల్లారెడ్డి శంకర్, కృష్ణయ్య మాధవ్, చిట్టి అశోక్ రెడ్డి, రొట్టెల జానయ్య, పేరం లింగయ్య, జేరిపోతుల జానయ్య, కాశి రాములు, ఐద్వ తిప్పర్తి మండల నాయకురాలు జంజరాల ఉమా భార్గవి, డివైఎఫ్ఐ నాయకులు దొంగరి నవీన్, సలీంద్ర, సంతోష, పద్మ, రమ, తదితరులు పాల్గొన్నారు.

నా పేరు రాసుకో...

మొదటిపేజీ తరువాయి...

70 ఏళ్ల వృద్ధురాలు వరకు పార్టీ కార్యక్రమాలకు వెళ్తున్నారు. అత్యవసర వ్యవసాయ పనులు చేయించుకునే వారికి కూలీలు దొరకక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వ్యవసాయ, భవన నిర్మాణ పనులకు ఆటంకాలు.

ఏ పార్టీ పిలిచినా కూలీలుతమ సొంత పనులను వీడి ప్రచారానికి వెళ్తుండడంతో కూలి వారు దొరకకపోవడంతో వ్యవసాయ రైతులు, భవన నిర్మాణ నిర్వాహకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయి లబోదిబో ఇవ్వమంటున్నారు. ఈనెల 30వ తేదీ పోలింగ్ వరకు అనంతరం విజయోత్సవ సభల వరకు ఇదే తంతు కొనసాగుతుందని భావిస్తున్నారు. వ్యవసాయ కూలీల తీసుకువచ్చే మహిళా గ్రూపు పెద్దలకు ముందస్తుగానే సమాచారం ఇవ్వడంతో పాటు వారికి ప్రత్యేకమైన ప్యాకేజీ ఇవ్వడంతో కూలీలను సమకూర్చుకోవడానికి వారు కష్టపడుతున్నారు. అయినా వ్యవసాయ కూలీల దొరకకపోవడంతో పాటు సమస్య పరిష్కారం కావడం లేదు.



50వేల మెజార్టీతో గెలుస్తా

- బీఆర్ఎస్ అభ్యర్థి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఎన్నికల్లో తాను 50 వేల మెజార్టీతో గెలిచి తీరుతానని బీఆర్ఎస్ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు.పట్టణంలోని గడ్డిరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల మెజార్టీతో గెలుస్తామని దీమా వ్యక్తం చేశారు. సమయం తక్కువగా ఉన్నందున కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి తనను గెలిపించాలని కోరారు.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పగటి కలలు కంటున్నాడని, ఆయన కలలు నెరవేరే అవకాశం లేదన్నారు.ఏనాడు కూడా నియోజకవర్గ స్థాయిలో ప్రజలకు ఆయన అందుబాటులో లేరన్నారు. అభివృద్ధిపై చర్చకు తాను సిద్ధమని సవాల్ విసిరారు.నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులంతా దీక్షతో పనిచేయాలని కోరారు.బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు.అదేవిధంగా నియోజకవర్గం పరిధిలో తాను ఎన్నికైన తర్వాత చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కూడా కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు.ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు గట్టు శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పీటీసీ సైదిరెడ్డి పాల్గొన్నారు.

హుజూర్‌నగర్, కోదాడలో ..
సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించండి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న హుజూర్‌నగర్, కోదాడ సీపీఐ(ఎం)అభ్యర్థులైన మల్లు లక్ష్మీ, మట్టిపల్లి సైదులును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మల్లు వెంకట నర్సింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన ఆ పార్టీ జిల్లా కేంద్ర కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ రాజకీయాలు నడుపుతున్న బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజలకిచ్చిన హామీలు అమలు చేసే పార్టీలు కావన్నారు.ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే చట్ట సభలల్లోకి పార్టీ అభ్యర్థులను పంపించాలని పిలుపు నిచ్చారు.డబ్బులతో ఓట్లను కొనుగోలు చేసే పార్టీలను నమ్మకుండా ప్రజా ఉద్యమాల సారథులైన మల్లులక్ష్మీ, మట్టిపల్లి సైదులును గెలిపించాలని కోరారు.చట్టసభలో కమ్యూనిస్టులు ఉంటేనే ప్రజాసమస్యలు పరిష్కారమ వుతాయన్నారు. శాసనసభలో కమ్యూనిస్టులు లేకపోవడం మూలంగా కార్మికులు,రైతుల, వ్యవసాయ కార్మికుల, మహిళలు,ఉద్యోగ, నిరుద్యోగ యువతి,యువకుల, విద్యార్థుల, చేతి వృత్తిదారుల, దళిత,గిరిజన, మైనార్టీల సమస్యలు చర్చకు రావడం లేదన్నారు.ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కోదాడ అభ్యర్థి మట్టిపల్లి సైదులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోటగోపి, చెరుకు ఏకలక్ష్మి,జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, దండావెంకటరెడ్డి, వేల్పుల వెంకన్న,జిల్లేపల్లి నర్సింహారావు,ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, పులుసుసత్యం, కొప్పుల రజిత తదితరులు పాల్గొన్నారు.

అందరి వాడిని ఆదరించి ఆశీర్వదించండి

- ప్రచారంలో జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

45ఏండ్లుగా రాజకీయాల్లో ఉంటూ ప్రజాసేవ చేస్తున్నారని ఈ ఎన్నికల్లో ఆదరించి ఆశీర్వదించాలని సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగర్ గణేష్ నగర్ దుర్గా నగర్ ప్రాంతాలలో విస్తృత ప్రచారం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 సంవత్సరాలుగా మిర్యాలగూడలో ప్రజాసేవకు అంకితమై పనిచేస్తున్నానని చెప్పారు మున్సిపల్ వైస్ చైర్మెన్‌గా మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా పని చేశానని చెప్పారు. నియోజవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. పదవి లేకున్నా నిత్యం ప్రజల కోసం పోరాటాలు చేశానని తెలిపారు తనను ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తానని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తానని చెప్పారు. చట్టసభలో కమ్యూనిస్టులు అవసరం ఉందని ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టులను గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు.. నిరంతరం మీకు అండగా ఉండి అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికర్ మల్లేష్, జిల్లా నాయకులు వీరపల్లి వెంకటేశ్వర్లు రవి నాయక్, భవాండ్ల పాండు, డా. మల్లు గౌతమ్ రెడ్డి రాగిరెడ్డి మంగారెడ్డి పరుశురాములు జగన్ నాయక్, దేశిరం నాయక్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- కలెక్టర్ హనుమంతు కె. జెండగే

నవతెలంగాణ-భువనగిరి



పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించబడే ఎన్నికలలో అందరూ భాగస్వామ్యులు కావాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటింగ్ శాతం పెంచాలని జిల్లా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కె.జెండగే కోరారు. శనివారం ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాకు నియమించబడిన జనరల్ అబ్జర్వర్ సిఎన్ మహేశ్వరన్, పోలీసు అబ్జర్వర్ విపుల కుమార్, ఎక్స్‌పెండీచర్ అబ్జర్వర్ రాకేశ్ కుమార్ లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో చేపట్టిన ఎన్నికల ఏర్పాట్లను వివరించారు. పారదర్శకమైన, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అబ్జర్వర్స్ వచ్చారన్నారు. వివిధ స్థాయిలో జరిగే ఎన్నికల నిర్వహణను వారు పరిశీలిస్తారని, వారు నేరుగా ఎన్నికల కమిషన్ తో సంబంధాలు కలిగి వుంటారని తెలిపారు. జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజక వర్గాలైన ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి 309 పోలింగ్ కేంద్రాలు, భువనగిరి సంబంధించి 257 పోలింగ్ కేంద్రాలతో మొత్తం 566 పోలింగ్ కేంద్రాలు 401 లొకేషన్లల ద్వారా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 80ఏండ్లు పైబడిన వారికి, దివ్యాంగులకు ఇంటి వద్ద నుండే ఓటు వేసేందుకు కమిషన్ అనుమతించినందున జిల్లాలో 12-డి ఫామ్ ద్వారా 366 సీనియర్ సిటిజెన్స్, 284 మంది దివ్యాంగులు దరఖాస్తు చేశారన్నారు. పోలింగ్ విధులు నిర్వర్తిస్తున్న వారిలో ఇప్పటి వరకు 3912 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం 12డి ద్వారా దరఖాస్తు చేశారన్నారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలోని ఫెసిలిటేషన్ కేంద్రాలలో వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేస్తారని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో సి- విజిల్, ఓటింగ్ శాతం పెంచడంపై జిల్లా ఎన్నికల యంత్రాగం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికలలో ఎక్కడైనా, ఎవరైనా నియమావళిని అతిక్రమిస్తే సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయాలని, వంద నిమిషాల్లో ఫిర్యాదును పరిష్కరించనున్నట్టు తెలిపారు. 1950 నెంబర్‌కు ఫిర్యాదు చేయొచ్చన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఈనెల 17 తేదీ సాయంత్రం పోటీలో ఉన్న అభ్యర్థులతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల నియమనిబంధనలను వివరించనున్నట్టు తెలిపారు. ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ సిఎన్ మహేశ్వరన్ ప్రతి రోజూ సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్టేట్ ఛాంబర్లో అందుబాటులో ఉంటారని, ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులపై వారిని కలవ వచ్చునని తెలిపారు. అంతే కాకుండా వారి మొబైల్ నెంబరుకు 8519942273 ఫిర్యాదులు చేయవచ్చునని తెలిపారు. అలాగే పోలీసు అబ్జర్వర్ విపుల్ కుమార్ 8977073601, ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ రాకేశ్ కుమార్ 8519944352 నెంబర్లలో అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రెస్ కాన్ఫరెన్స్ లో డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు భాస్కరరావు, ఆలేరు రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, భువనగిరి రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఓ అమరేందర్ పాల్గొన్నారు.

అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి

- బీఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల

అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి పిలుపునిచ్చారు.కాంగ్రెస్ చెబుతున్న మాయమాటలు వింటే మోసపోయి గోసపడుతామని, తెలంగాణ అభివద్ధి ఆగిపోకుండా, ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండాలంటే నవంబర్ 30న జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. శనివారం మండలంలోని దిర్శించర్ల గ్రామంలో, మున్సిపాలిటీ పరిధిలోని రామాపురంలో ఇంటింటి ప్రచారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్- ప్రజల అభ్యున్నతి కోసం బ్రహ్మాండమైన మ్యానిఫెస్టో తయారు చేశారన్నారు.ప్రజలు దీవిస్తే గెలిచిన రెండు మూడు నెలలోనే వాటిని అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్‌చెప్పే నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని, అన్నివర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమంకోసం సీఎం కేసీఆర్ అమలు చేసిన పథకాలు దేశానికే ఆదర్శమన్నారు.నియోజకవర్గంలో గుడిసెలలో నివసించే పేద వారికి పక్కా ఇళ్లు కట్టిచ్చి ఇస్తామని హామీ ఇచ్చారు. గత ఉపఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే కేసీఆర్, కేటీఆర్, జగదీశ్‌రెడ్డి హరీశ్‌రావుల సహకారంతో రూ.4 వేల కోట్ల నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చందమళ్ల జయబాబు, ఎంపీపీ లకుమళ్ల జ్యోతిభిక్షం, బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు కొణతం సత్యనారాయణ రెడ్డి, అరిబండి సురేశ్బబు, మార్కెట్ కమిటీ చైర్మెన్ నాగండ్ల శ్రీదర్, మత్స్యశాఖ చైర్మెన్ పేరబోయిన వీరయ్య, పట్టణ ఎన్నికల ఇన్‌చార్జి మన్సూర్‌అలీ, కౌన్సిలర్లు సాయి, బాష, గ్రంథాలయ చైర్మెన్ గుర్రం మార్కండేయ, నాయకులు రమేష్‌బాబు, కుంకు శ్రీను, రాజేష్, నటరాజ్,



సైదా, హుస్సేన్, జానీ, శ్రీను, నగేష్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ విద్యార్థి సంఘం ఎన్నికల్లో..
ఎస్ఎఫ్ఐ కూటమి విజయం

నవతెలంగాణ-సూర్యాపేట

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 2023-2024 గుర్తింపు ఎన్నికల్లో మతోన్మాద ఏబీవీపీని మట్టి కరిపించి ఘన విజయాన్ని సాధించిన ఎస్ఎఫ్ఐ-ఏఎస్ఏటీఎస్ఎఫ్ కూటమికి,యూనివర్శిటీ విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ పక్షాన విప్లవ జేజేలు తెలియజేస్తూ ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ,జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.కేంద్రంలో బీజేపీ తీసుకుని వస్తున్న విద్యా వ్యతిరేఖ విధానాలపై పోరాడుతు,నూతన విద్యావిధానం రద్దుచేయాలని,సెంట్రల్ యూనివర్శిటీలకు నిధులు తగ్గింపు,ఫెలోషిప్ విడుదల చేయకపోవడం, అనుబంధ ఆరెస్సెస్ భావాజాలం విద్యారంగంలో సిలబస్, పాఠాలు తొలగింపు అంశాలపై విద్యార్థులు పోరాడుతున్నారని పేర్కొన్నారు. యూనివర్శిటీ ఎన్నికల్లో ఏబీవీపీ, ఎన్ఎస్‌యూఐ అనేక ఆటంకాలు సృష్టించినా యూనివర్శిటీలో నిరంతరం విద్యార్థుల పక్షాన పోరాడుతున్న ఎస్ఎఫ్ఐతోనే విద్యార్థులు నిలిచారని తెలిపారు. గత యూనియన్ యూనివర్శిటీలో అనేక సమస్యలపై పోరాడింది కూడా తమ సంఘమేనన్నారు.

వేములకొండలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీలను వివరిస్తూ కేశిరెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ రోజు బీఆర్ఎస్ పాలనలో ప్రజలెవ్వరు సంతోషంగా లేరని కెసిఆర్ కుటుంబానికి తప్ప ఉద్యోగాలు రాష్ట్రంలో ఎవరికీ రాలేదని, ఈసారి ప్రజలు కెసిఆర్ ని గద్దె దింపడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు ఎస్కే రసూల్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

సంక్షేమపథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక

- బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని ఆపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.శనివారం నడిగూడెం మండలం రత్నవరం గ్రామానికి చెందిన 20 మంది యువకులు కోదాడ మండల పరిధిలోని యర్రవరం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు బొల్లం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పాటు నియోజకవర్గంలో చేస్తున్న సేవలకు ఆకర్షితులై అండగా నిలువాలని కోరారు.చేరిన వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి, ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తున్న మల్లన్నకు అండగా నిలిచి ఆయన గెలుపుకోసం తమవంతు సహకారం అందిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో కోదాడ గడ్డపై గులాబీజెండా ఎగరడం ఖాయమన్నారు.



కష్టజీవులకు అండ కమ్యూనిస్టులు

నవతెలంగాణ-గరిడేపల్లి



కష్టజీవులకు అండ కమ్యూనిస్టులు అని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్‌కె.యాకుబ్ అన్నారు.శనివారం మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.పదేండ్లుగా కమ్యూనిస్టులు లేని శాసనసభలను చూశామన్నారు.వారు లేని శాసనసభలు అడవి లాగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్,వి.వెంకయ్య,నారాయణ, పాపయ్య, ముత్తయ్య, వీరాంజి, సైదులు, వెంకయ్య, మీరా పాల్గొన్నారు.

'మరోసారి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించండి'

నవతెలంగాణ-చండూరు



మరోసారి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని బి ఆర్ఎస్ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సతీమణి అరుణ, కూతురు రమ్య, కోడలు స్రవంతి లు శనివారం స్థానిక చౌరస్తాలో కుటుంబ సభ్యులు ప్రచారం నిర్వహించారు. చౌరస్తాలో బి ఆర్ఎస్ నాయకులతో కలిసి చిరు వ్యాపారులు, బట్టల షాపు యజమానులను వారు కలిసి ఓట్లను అడిగారు... బి ఆర్ ఎస్ అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పథకాలు భేష్ గా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం లో 10 నెలల కాలంలో 571 కోట్ల నిధులు మంజూరు చేయించారన్నారు. ప్రస్తుతం నియోజకవర్గ అంతా అభివృద్ధిలో పరుగులు పెడుతుంది అన్నారు. త్వరగా పనులు పూర్తి కావాలంటే, అసంపూర్తిగా ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలంటే మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న ,బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు భూతరాజు దశరథ, కౌన్సిలర్ కోడి వెంకన్న, భూతరాజు వెంకన్న,దోటీ చంద్రశేఖర్, సంగిటపు సువర్ణ, కర్నాటి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి గెలుపునకు కార్యకర్తలకు చేయాలని సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎస్పీ గార్డెన్‌లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకులు మనస్పర్ధలు వీడి సమన్వయంతో ఇంటింటికి ప్రచారం చేసి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలన్నారు. అధికార పార్టీ చేసిన ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి చైతన్యపర్చాలని కోరారు.కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్,సీనియర్ నాయకులు పగిడి రామలింగయాదవ్, చిరుమర్రి కృష్ణయ్య, ముదిరెడ్డి నర్సిరెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, చిలుకూరు బాలు, పొదిల శ్రీను, అర్జున్ నాయకులు పాల్గొన్నారు.

ఆలోచించి సరైన వ్యక్తికి ఓటు వేయండి

నవతెలంగాణ-దేవరకొండ



ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోంగకుండా ఆలోచించి సరైన వ్యక్తికి ఓటు వేయాలని ఆలిండియా సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు భిక్షపతి అన్నారు. శనివారం పట్టణంలోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ గ్రంథాలయంలో ఆలిండియా సమతా సైనిక్‌దళ్ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు చిట్యాల గోపాల్ అధ్యక్షత జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రజలు ఎంతో చైతన్యంతో ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అందుగుల లక్ష్మీనారాయణ, కొడ్రపల్లి సురేష్, సిగ శ్రీనివాస్, జినుకుంట్ల రాఘవ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ దినోత్సవ ఉత్సవాలు

నవతెలంగాణ-దేవరకొండ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం జాతీయ దినోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి అబుల్ కలం ఆజాద్ 135వ జయంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి అంకం చంద్రమౌళి, గంగిడి దామోదర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, గుమ్మడవల్లి కోటయ్య, జంపాల యాదగిరి, చెన్నయ్య, మహమ్మద్‌అలీ, ముసిని వీరయ్య, వనం బుచ్చయ్య, లక్ష్మయ్య ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ -చిట్యాల టౌన్



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోనిమూడు, 12వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకులు శనివారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో వేముల వీరేశం గెలుపునకు ప్రతి ఒక్క కార్యకర్త వంచన లేకుండా పని చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు రేముడాల ఆనంద్, వల్లపు హరికృష్ణ ,ఎంపాల సత్తయ్య, రేముడాల చిన్న గట్టయ్య మెండే శ్రీనివాస్, కొత్తకొండ శంకర్, కోటగిరి రవి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి 12వ వార్డు కౌన్సిలర్ రెమిడాల లింగస్వామి, సాగర్ల గోవర్ధన్ ,ఏళ్ల మల్లేశం, రెమిడాల యాదయ్య, జడల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-డిండి



డిండి మండలంలో మిత్రపక్షాల నాయకులు శనివారం నుండి ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్లవెల్లి రాజేశ్‌రెడ్డి మాట్లాడారు.గ్రామాల వారీగా షెడ్యూల్ తేదీ ఈనెల 11న శవారం ఎర్రగుంటపల్లి, వావిల్కోలు, బ్రాహ్మణ పల్లి, బ్రాహ్మణపల్లితండా, రుద్రాయిగూడెం, రహమంతపురం,13న ఎర్రారం, జాల్‌తండా,సోమ్లాతండా, కె.గౌరారం, కొత్తతండా, గోనబోయినపల్లిలో, 14న శాంతిగూడెం, కందుకూరు, నిజాంనగర్, ఆకుతోటపల్లి, ఉమ్మడి చెరుకుపల్లిలో, 16న గోనకొల్, జేత్యతండా, కాల్యతండా, బొగ్గులదోన, ప్రతాప్‌నగర్‌లో, 17న దాసరినెమాలిపూర్‌తండా, దాసరి నెమిలిపూర్, టీ.గౌరారం, కామేపల్లి,లో, 18న సింగరాజుపల్లి, ఉమ్మడి తవక్లాపూర్ గ్రామాల్లో, 19న ఖానాపూర్, ఖానాపూర్‌తండా, ఉమ్మడి బొల్లనపల్లి గ్రామాలల్లో, 20న ఉమ్మడి వీరబోయినపల్లి, డిండి పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు తూంబుచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు చంద్రారెడ్డి, ఉన్న దినేష్, జర్పుల లక్ష్మీ తిరుపతినాయక్, లక్పతినాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ రామలింగయ్యకు నివాళి



నవతెలంగాణ-చండూరు

బోడంగిపర్తి గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు,కల్లుగీత సొసైటీ నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బొమ్మరాగోని రామలింగయ్య ముదిరాజు మృతి పట్ల రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కల్లు గీత వృత్తి పైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తూ నిన్న రాత్రి ప్రమాదరీత్యా తాటి చెట్టుమీద నుండి పడి మృతి చెందారు. వారి కుటుంబాన్ని ఓదార్చి,ధైర్యం చెప్పి, ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళ్ళర్పించి, ఆ అంత్యక్రియల కోసం 25వేలు ఆర్థిక సహాయం చేశారు. అనంతరం అంతకియాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కట్కూరి.నత్తయ్య,వట్టి కోటి. శ్రీనివాస్,మండల నాయకులు సరికొండ. ముత్యాలు, పందుల బిక్షం ,వరికుప్పల సురేష్,వర్కలా,అంబేద్కర్ పప్పుల రామలింగాయ్య,శంకరయ్య, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి'

నవతెలంగాణ-మర్రిగూడ



బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కోరారు.శనివారం మండలంలోని మేటిచందాపురం గ్రామానికి చెందిన యువకులు ఊరిపక్క నర్సింహ, ఊరిపక్క నరేందర్, చంద్ర,శివ, నీలకంఠ,శివ, లపంగి లక్కీ బీఆర్ఎస్‌లో చేరారు.వారికి కూసుకుంట్ల గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సందర్భంగా మాట్లాడారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు.మునుగోడులో భారీ మెజారిటీతో గులాబీ జెండా ఎగరడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, ఎంపీటీసీ ఊరిపక్క సరిత నగేష్, గ్రామశాఖ అధ్యక్షులు ఐతగోని అశోక్, ఏరుకొండ లింగస్వామి సీనియర్ నాయకులు ఏరుకొండ అబ్బయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో 50 కుటుంబాలు చేరిక

నవతెలంగాణ-దామరచర్ల



మండలంలోని కొత్తపేటతండాకు చెందిన వివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాల వారు యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సిద్దు నాయక్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ చేరారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల లక్మారెడ్డి వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా బీఎల్ఆర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ చెయ్యి గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాలునాయక్, ఉషానాయక్, రవినాయక్, వెంకట్రాం,బద్దు,సుధాకర్,లచ్చు,హేమా,సోమా,రాజు తదితరులు పాల్గొన్నారు.

డిండి: డిండి గుండ్లపల్లి మండలం సింగరాజుపల్లి, సింగరాజుపల్లి తండాకు చెందిన బీఆర్ఎస్ నాయకులు దాదాపు 50 కుటుంబాలు శనివారం రామావత్ కిషన్, రామావత్ హరి, భాస్కర్, వడ్త్య కిష్టా, బాలునాయక్, పాండు నాయక్, నవీన్ నాయక్, నేనావత్ రవినాయక్, రమావత్ సేవా, శ్రీకాంత్, నేనావత్ తావుర్య,రాగ్యనాయక్, వడ్త్య సతీష్, నేనావత్ జన్యా, నేనావత్ రవి, గోరంటి తిరుపతి, ఎదుర్ల శ్రీను, అంజీ, నక్క బాలయ్య, విష్ణువర్ధన్ రావు, శ్రీపతి యాదగిరి కాంగ్రెస్ ఎమ్మెల్యేఅభ్యర్థి బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు నల్లవెల్లి రాజేశ్‌రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ జంతుకవెంకటయ్య, శ్రీపతి తిరుపతి, గోరంట్ల సైదులు, జంతుక బాలయ్య తదితరుల పాల్గొన్నారు.

నారాయణరెడ్డికి నివాళులు

నవతెలంగాణ-పెదవూర

నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా పట్టణం 2వ వార్డ్,మిర్యాలగూడ రోడ్డులో వెలుగు దినపత్రిక విలేకరి వద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి తండ్రి వద్దిరెడ్డి నారాయణరెడ్డి శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి నారాయణరెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అనుముల ఎంపీపీ సుమతిపురుషోత్తం,మాజీ ఎంపీపీ అల్లిపెద్దిరాజు, మాజీ సింగిల్‌విండో చైర్మెన్ బెడుదురి వెంకట్‌రెడ్డి, హజారిగూడెం ఉపసర్పంచ్ జలీల్,జిల్లా మైనార్టీ నాయకులు అంజాద్,అనుముల మండల ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ జానీ,బీఆర్ఎస్ మూడో వార్డు ఇన్‌చార్జి రావులపాటి ఎల్లయ్య, సీకే యూత్ అధ్యక్షుడు బండి రమేష్, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు మద్దిమడుగు మార్క్, కామిరెడ్డి ఎల్లారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

వనిపాకల సర్పంచ్ కాంగ్రెస్ లో చేరిక

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వనిపాకల గ్రామ సర్పంచ్ మెడి లింగమ్మ నర్సింహ శనివారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వెలిమినేడు గ్రామ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మేడి లింగమ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం గెలుపు కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ కాటం వెంకటేశం, చిట్యాల పట్టణ అధ్యక్షుడు చిన్నమల్లయ్య, కౌన్సిలర్ పూలమ్మ, వెంకట్‌రెడ్డి, కట్టగురు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ సర్కారులోనే మహిళల అభివృద్ధి

నవతెలంగాణ-దేవరకొండ

బీఆర్ఎస్ సర్కారు హయాంలోనే మహిళల అభివృద్ధి జరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ సతీమణి రమావత్ శ్యామల అన్నారు.శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 11వ వార్డులో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు.కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు.అధికారంలోకి రాగానే మహిళలకు సౌభాగ్యలక్ష్మి అందిస్తామని, రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం ఇస్తామన్నారు.అధికారంలోకి రాగానే 400 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు.ఈకార్యక్రమంలో కౌన్సిలర్ తస్కిన్ సుల్తానా,బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,నియోజకవర్గ అధ్యక్షుడు బోడ్డుపల్లి కృష్ణ,తౌఫిక్ ఖాద్రి, వాజిద్‌పాషా,చెరుపల్లి జయలక్ష్మి, మైబెల్లీ,సత్తార్,జనీబాబా,జగదీష్,రవి పాల్గొన్నారు.

మందుల సామేల్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈనెల 30న జరగనున్న శాసనసభ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న మందుల సామేల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తీన్మార్ మల్లన్న పిలుపునిచ్చారు. శనివారం ఆయన మున్సిపల్‌కేంద్రంలోని పార్టీ మండల అధ్యక్షులు ఎలిసోజు నరేష్ నివాసంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.తుంగతుర్తి నియోజకవర్గంలో అవినీతి, దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తూ కాంగ్రెస్అభ్యర్థిగా రంగంలో



దిగిన తెలంగాణ ఉద్యమకారుడు నిస్వార్థ సేవాపరుడు ప్రజలకు అందుబాటులో ఉండే మందుల సామేల్ ఎన్నికల్లో సుమారు 50 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.ఉమ్మడి నలగొండ జిల్లాలో తుంగతుర్తి నకిరేకల్‌తో పాటు అత్యధిక స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం ఖాయమని చెప్పారు.నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక దోపిడీ, భూమాఫియా, గుండాయిజం, రౌడీ యిజానికి వ్యతిరేకంగా ప్రజలు ఎన్నికల్లో తీర్పునిచ్చి స్థానికేతరుడైన గాదరి కిశోర్‌కుమార్‌ను ఓడించాలని కోరారు.ఎన్నికల్లో తాను తుంగతుర్తి, నకిరేకల్ నియోజకవర్గాల్లో అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహిస్తానని చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్, మున్సిపల్ అధ్యక్షులు మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్, మైనార్టీ సెల్‌చైర్మెన్ ఎండి ఆఫీస్ పాల్గొన్నారు.

అంతర్ పాఠశాలల క్రికెట్‌పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని కేఆర్ఆర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో నవంబర్ 11 జాతీయ విద్యా దినోత్సవం, నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా కోదాడ క్రికెటర్ అసోసియేషన్(కె సి ఎ)ఆధ్వర్యంలో కోదాడ ,హుజూర్నగర్ నియోజకవర్గస్థాయి అంతర్ పాఠశాలల క్రికెట్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. నియోజకవర్గస్థాయి మండల విద్యాధికారి సలీం షరీఫ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. విద్యార్థులకు చదువుతోపాటు శారీరక మానసిక ఆరోగ్యానికి క్రీడలు కీలకమైనవని తెలిపారు. విద్యార్థులకు ఉత్సాహము ప్రోత్సాహకరంగా క్రికెట్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్న కేసీఏ కమిటీ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కేసీఏ అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి సురేష్,ప్రధాన కార్యదర్శి సిద్దిక్ , కమిటీ నిర్వహణ బాధ్యులు చందా శ్రీనివాసరావు, దుర్గయ్య , హరికిషన్, దొంగరి లక్ష్మీనారాయణ, బడుగుల సైదులు, నాయిని నాగేశ్వరరావు, తీగల నరేష్, ఖాజామియా,జబ్బార్, బులయ్య, శ్రీకాంత్, అంకిరెడ్డి , సురేష్, అంజి గౌడ్, శ్రీనునాయక్, ఎండి.యూసుఫ్, అతిథులు డాక్టర్ పార్థు, డాక్టర్ సురేష్, డాక్టర్ దశరథ,గుగులోతు సురేష్ పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో లైన్‌మెన్ మృతి

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామానికి చెందిన కట్టా. రామారావు (55) శుక్రవారం రాత్రి 12 గంటల సమయంలో విద్యుత్‌షాక్‌తో మృతి చెందారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ..రామారావు మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు.విధుల్లో భాగంగా శుక్రవారంరాత్రి జంపర్ వైరు రీకనెక్ట్ చేసే క్రమంలో విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందారు.ఆస్పత్రికి తరలించగా మృతి చెందాడు.మిర్యాలగూడ ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. పెంచికల్‌దిన్నగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

'ఐక్యతతో బీసీల అభివృద్ధి సాధ్యం'

నవతెలంగాణ-నేరేడుచర్ల

బీసీలంతా ఐక్యతతో, కలిసికట్టుగా ఒకే తాటిపై నిలబడినప్పుడు బీసీల అభివృద్ధి సాధ్యమవుతుందని బీసీ సంక్షేమసంఘం జిల్లా కన్వీనర్ ధనుంజయనాయుడు అన్నారు.మండలకేంద్రంలో శనివారం నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు.అనంతరం ఆ సంఘం మండలకమిటీని ఎన్నుకున్నారు.ఆ సంఘం మండల అధ్యక్షుడిగా కమ్మంపాటి కుమార్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి మధువర్మ, జిల్లా సహాయకార్యదర్శిగా అంబటి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షునిగా మడ్డి నరేష్, మండలకోశాధికారిగా వెన్నం సురేష్‌నాయుడు, జనరల్ సెక్రెటరీగా బొల్లం గోపి, చెనగాని విజయ్‌కుమార్ ఎన్నికయ్యారు.ఈ సమావేశంలో ఆ సంఘం నియోజకవర్గ ప్రధానకార్యదర్శి చింతల శ్రీకాంత్,యువజన విభాగం అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, రావుల సత్యం, సిరికొండ శివ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ ఆకాంక్షల సాధనకై కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలి

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధనకై కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చి గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు.శనివారం స్థానిక టీజేఎస్ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్‌ను కలిసి మాట్లాడారు.ప్రజలందరి ఉమ్మడి పోరాటాల ఫలితంగా, అమరుల బలిదానాలతో ఏర్పడిన తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఉద్యమ ఆకాంక్షల సాధన దిశగా కనీస అడుగులు వేయలేదన్నారు. పైగా రాష్ట్రాన్ని ఒక కుటుంబజాగీరుగా మార్చుకున్నారన్నారు. అప్రజాస్వామిక, నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నాడని ఆరోపించారు.బీజేపీ, బీఆర్ఎస్ ఓటమే లక్ష్యంగా టీజేఎస్, కాంగ్రెస్‌లు పనిచేస్తాయన్నారు.ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గట్ల రమాశంకర్,యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారబోయిన కిరణ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు వేణారెడ్డి, పోతుభాస్కర్, జనసమితి నాయకులు చంద్రకాంత్, బొడ్డు శంకర్,బంధన్, వినయ్‌గౌడ్ , కృష్ణారెడ్డి,రఫీ, బచ్చలకూరి గోపి, జాటోత్ శ్రీనునాయక్, సుమన్, వల్కి గోవర్ధన్,యాకుబ్‌రెడ్డి, తండు రాములు, సామ శ్రీనివాస్‌రెడ్డి, సూర్యనారాయణ, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

సూర్యాపేట నియోజకవర్గంలో మాజీ మంత్రివర్యులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కాంగ్రెస్ అధిష్టానం నుండి టికెట్ రావడంతో దామన్న అభిమానులు కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.సూర్యాపేట మండలంలోని కేసారం గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోతి గోపాల్‌రెడ్డి సహకారంతో తెలంగాణ జాగృతి జిల్లా కో కన్వీనర్ బత్తుల రంజిత్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నుండి దాదాపు 100 మంది కార్యకర్తలు కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో దామోదర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో తెలంగాణ జాగృతి జిల్లా కో కన్వీనర్ బత్తుల రంజిత్ గౌడ్, పంతం సైదులు, మేడారపు శంకరాచారి చింత సైదులు, బత్తుల సైదులు, చింత చంటిబాబు, చింత నాగరాజు, మేడారపు లక్ష్మీనారాయణ చారి, పంతం సురేష్, చింత శంకర్, పల్లె కల్యాణ్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మండల అధ్యక్షులు కోతి గోపాల్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మెంతబోయిన లింగస్వామి పాల్గొన్నారు.



గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని దేవుని తండాలో కాంగ్రెస్ మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు దానవత్ సునీత రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఆలేరు అభ్యర్థి బీర్ల ఐలయ్య ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మర్రి భగవంత రెడ్డి ,ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నందరాజు గౌడ్, లక్ష్మీ తండ గ్రామ శాఖ అధ్యక్షులు దిరావత్ బలరాం నాయక్, కాంగ్రెస్ మండల శాఖ ఎస్టీ సెల్ అధ్యక్షులు దిరావత్ నరసింహ నాయక్,ఎంపీటీసీ శ్రీహరి నాయక్, రామలింగంపల్లి సర్పంచ్ కళ,కంచల తండా సర్పంచ్ లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని ముద్దాపురంకు చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు శనివారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పాశం సత్తి రెడ్డి, గరిసే రవి,నర్సింహ రెడ్డి, మీసాల ముత్యాలు,కందాటిమల్లారెడ్డి,మీసాలనర్సింహ, మంద మచ్చగిరి,మంద ముత్తయ్య,బండ నర్సింహస్వామి, మంద నర్సింహ,మంద చిన్న నర్సింహ,బత్తుల బిక్షం,మంద స్వామి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ :రాయగిరి కి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బత్తిని సంపత్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చు కున్నారు. గతం లో బి ఆర్ ఎస్ పార్టీ నుండి వార్డు కౌన్సిలర్ పోటీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయగిరి ప్రజలు కెసిఆర్ ప్రభుత్వం, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తీవ్ర అన్యాయం చేసారని మండిపడ్డారు. కోట్ల రూపాయలు పలికే భూములు లక్షల రూపాయలు తీసుకోని పెద్ద ప్రజలు, రైతులకు అన్యాయం చేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొత్నాక్ ప్రమోద్ కుమార్, తంగ్గాలపల్లి రవి కుమార్, బర్రె జహంగీర్, కూర వెంకటేష్, యాదగిరి,రాజు, పిట్టల బాలరాజు, ఫాసి ఉద్దీన్, చిక్కుల వెంకటేశం, అవైస్ చిస్తీ, సోమయ్య లు పాల్గొన్నారు.

అదేవిధంగా భువనగిరి మండలంలోని చీమలకొండూరు గ్రామ సర్పంచ్ జీలుగు కవిత- సతీష్ పవన్ , ఉప సర్పంచ్ పల్లెర్ల నర్సింహ, ఆరుగురు వార్డు మెంబర్లు శనివారం భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ చేరారు.ఈ కార్యక్రమంలో మండల, గ్రామ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'నలంద'పాఠశాలలో దీపావళి వేడుకలు

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలంలోని నలంద పాఠశాలలో దీపావళి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది.దీపావళి యొక్క విశిష్టతను తెలిపే అనేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ వేడుకలకు కరస్పాండెంట్ కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యఅతిథిగా హాజరై వారు దీపావళి యొక్క గొప్పతనాన్ని వివరించారు.అనంతరం విద్యార్థులకు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు స్వీట్స్ బాక్సు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కీర్తి రెడ్డి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

'సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించాలి'

నవ తెలంగాణ-అడ్డగూడూర్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోసం ప్రతికార్యకర్తా కంకణబద్ధులై ప్రభుత్వ సంక్షేమపథకాలు, అభివృద్ధిని ఓటర్లకు వివరించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి కోరారు. శనివారం మండలంలోని డి.రేపాక గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గాదరికిశోర్‌కుమార్‌కు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ ,మండల నాయకులు శ్రీరాముల అయోధ్య, కంచర్ల చలపతిరెడ్డి, డి. రేపాక గ్రామశాఖ అధ్యక్షులు కన్న వీరన్న ,తదితరులు పాల్గొన్నారు.

'జెండా పట్టు... బీఆర్ఎస్‌కు జై కొట్టు'

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని తిరుమలగిరి గ్రామంలో శనివారం బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత ప్రచారం నిర్వహించారు.నాయకులతోపాటు బడీడు పిల్లలు కూడా పార్టీ జెండాలు మోస్తూ కండువాలు మెడలో వేసుకొని ప్రచారం చేస్తున్నారు.బీఆర్ఎస్ పార్టీ కండువాలు, జెండాలు చేతబూని పాటలకు అనుగుణంగా డాన్స్ చేసారు. తమ తల్లిదండ్రుల్లగే తాము కూడా బీఆర్ఎస్ కు మద్దతు తెలుపుతున్నామని చిన్నారులు చ

ఆలేరు పట్టణంలో పోలీసుల కవాతు

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం రాత్రి రాచకొండ సిపి ఆదేశాలమేరకు, ఆలేరు నియోజకవర్గం లోని, ఓటర్ అవగాహన మరియు చైతన్యం కోసం, నిజాయితీగా ఓటు వేద్దామని, ప్రజాస్వామ్యాన్ని బ్యానర్లు ప్రదర్శిస్తూ , పోలీసులు ప్రత్యేక బలగాలతో కలిసి పట్టణంలోని వరంగల్ , హైదరాబాద్ జాతీయ రహదారిపై కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసిపి. శివరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేస్తున్న పార్టీ అభ్యర్థులు, వారి అనుచరులు ఎన్నికల నియమావళి, ఉల్లంఘన పాల్పడితే,. ఈ కార్యక్రమంలో సిఐ. సురేందర్ రెడ్డి,ఎస్సై, జి.వెంకట శ్రీను , ఎస్ బి, సత్యనారాయణ, స్పెషల్ పార్టీ పోలీసులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్య సతీమణి ప్రచారం

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండల కేంద్రంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపును కోరుతూ ఆయన సతీమణి బీర్ల అనిత, పెద్ద కూతురు అరుంధతి శనివారం పురగిరి క్షత్రియ పెరకవాడ, బెస్తవాడ లో బొట్టు పెట్టి ఇంటింటికి తిరుగుతూఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీసీ నాయకునికి ఒక అవకాశం ఇచ్చి ఆదరించాలని కోరారు కరోనాకాలం నుండి ఇప్పటివరకు పేద ప్రజలే ఆశయంగా పనిచేస్తున్న తన భర్తను ఆదరించి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ మాజీ చైర్మన్ కాలే సుమలత , మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, నమిలే నరసమ్మ, గౌటె పద్మ సౌందర్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండలంలోనిపాముకుంట గ్రామానికి చెందిన 9వ వార్డు సభ్యుడు గొడుగు రాజు , పుట్టగూడెం 7వ వార్డు మాడోతు బాలు నాయక్ లు ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో శనివారం చేరారు. ఈ కార్యక్రమంలో యదద్రి భువనగిరి ఎస్సీ సెల్ అధ్యక్షులు రాంజీ నాయక్ చౌహాన్,. పుట్ట గూడెం మాజీ సర్పంచ్ ఉప్పరి లావణ్య నరేష్ ,ముదిరాజ్,. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ సెల్ అధ్యక్షులు భూక్యా మాన్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

బండారు జయశ్రీకి విశిష్ట సేవా పురస్కారం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణానికి చెందిన కవి బండారు జయశ్రీ విశిష్ట సేవ (బాలల సాహిత్యం) పురస్కారాన్ని తెలుగు సాహిత్య కళాపీఠం వారు హైదరాబాదులోని రవీంద్రభారత్ లో శనివారం అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కె.వి.రమణాచారి కళా పీఠం అధ్యక్షులు చిక్క రామదాసు మాట్లాడారు. బాల సాహిత్యం ఇతర సేవా కార్యక్రమంలో బండారు జయశ్రీ పాల్గొనడం అభినందనీయమన్నారు. ఎంచు కున్న రంగంలో రాణించాలని ఆకాంక్షిం చారు. ఆయన్ను ఇన్నర్ వీల్ అధ్యక్ష కార్య దర్శులు అరుణ, డాక్టర్ అక్షిత డాక్టర్ జయశ్రీ, జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య... రోటరీ అధ్యక్షుడు పడమటి జగన్మోహన్ రెడ్డి, ఆగేశ్వర్, కరిపే నర్సింగరావు పలువురు సాహితీవేత్తలు అభినందించారు. ఈ కార్యక్రమంలో నేటి నిజం పత్రిక ఎడిటర్ బైసా దేవదాసు ఎన్పిటి ఎడిటర్ డాక్టర్ పత్తిపాక మోహన్ పాల్గొన్నారు.

